రఘునాథ్ కుటుంబానికి సీపీఐ(ఎం) ప్రగాఢ సానుభూతి..



నవతెలంగాణ-ధూల్ పేట్

జియగూడ ఇందిరా నగర్ బస్తీ కమిటి పూర్వ అధ్యక్షులు ఎం.బీ. రఘునాథ్ అలియాస్ రఘుపతి అంత్యక్రియల్లో సీపీఐ (ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్, స్థానిక నాయకు లు డి.సాంబయ్య, జి. ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. వారి కుమారులు గోపి, వెంకటేష్‌లను కలిసి సీపీఐ(ఎం) తరుపున ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

1

శుక్రవారం | ఆగష్టు 16, 2024 | www.navatelangana.com

ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి

శ్రీనివాస కళ్యాణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ శుద్ధికట్ల స్వప్న



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకో వాలని శ్రీనివాస కళ్యాణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ శుద్ధికట్ల స్వప్న అన్నారు. అమన్ వేదిక హెూమ్ (ఫర్ గర్ల్స్)లో లేళ్ల వీర వెంకట కృష్ణ ,మహేశ్వరి కనిష్ట పుత్రిక గీతిక గాయత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నారులకు నిత్యవసర సరుకులు స్టేషనరీ సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ శుద్ధికట్ల స్వప్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్.సంపత్ కుమార్, ప్రభాత్ కుమార్, అనంతకృష్ణ, వీర వెంకటకృష్ణ, మహేశ్వరి, నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు పాస్..ఫెయిల్ రెండూ స్వీకరించాలి'

- ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ సి.వీరేందర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

విద్యార్థిని, విద్యార్థులు పరీక్షల్లో పాసైన, ఫెయిల్ అయిన ఫలితాలను నవ్వుతూ స్వీకరించాలని, వీటిపై విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురి కావాల్సిన అవసరం లేదని ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ సి.వీరేందర్ సూచించారు. గురువారం హిమాయత్ నగర్ లోని చైతన్య హబ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు "కెరీర్ అండ్ బిహేవియరల్" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సి.వీరేందర్ మాట్లాడుతూ విద్యార్థుల పరీక్ష ఫలితాలు తారుమారు అయినంత మాత్రాన తదుపరి సప్లిమెంటరీ ఉందని, దానిలో మంచి ఫలితాలు పొందవచ్చునని గమనించుకోవాల్సిన అవసర ముందన్నారు. ఆత్మ న్యూనత భావంతో విద్యార్థులు దిగులు చెందవలసిన అవసరం లేదని, మీ ఆత్మ విశ్వాసమే మీకు శ్రీరామ రక్ష అని అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా యోగా, ప్రాణామయం, మెడిటేషన్‌లపై ధ్యాస పెట్టవలసిన అవసరం ఉందని, నచ్చిన వారితో తమలోని భావాల్ని చెప్పుకోవాలని, కుటుంబ సంబంధాలు ఆనందంగా, ఆహ్లాదంగా, ఆరోగ్యంగా ఉండేట్లు చూసుకోవాలని సూచించారు. ఎంత మంది విద్యార్థులు ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయి జీవితం పట్ల విరక్తితో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు తమ అందమైన జీవితాన్ని అర్థాంతరంగా ముగించొద్దని, జీవితం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను కాపాడుకుందాం



నవతెలంగాణ-అంబర్‌పేట:

స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేస్తూ, వాటిని కాపాడుకోవడానికి అందరూ కృషి చేయాలని రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్, నల్లకుంట సిటిజన్స్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు రాజీవ్ అన్నారు. నల్లకుంట స్ట్రీట్ నెం.14 లో నేడు జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, జాతీయ జెండా ఆవిష్కరించారు. రాజీవ్ మాటాడుతూ యువత ముందుకు వచ్చిన సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని, మహనీయుల త్యాగాల స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకోసం పాటుపడాలన్నారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు అందరూ కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు. ఎన్‌సీపీ అడ్వైజర్ డా. జయాసూర్య మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. వారి త్యాగాలను స్మరిస్తూ ముందుకు పోవాలని, ప్రతి ఒక్కరిలో జాతీయ భావాలను, దేశభక్తిని, తెలుగు భాషాను పెంపొందించేలా కృషి చేయాలన్నారు. రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్, ఎన్‌సిపి ఉపాధ్యక్షులు భవాని శంకర్ స్వాతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి మోహన్ నాయుడు, రిటైర్డ్ సీఈ రామకృష్ణారావు, సుహాస్, అరుణ్ కుమార్, విలాస్ రావు, శ్రీనివాసరావు, అశ్విన్, హర్ష, రమణ, వీరయ్య శాస్త్రి, గోపాల్, వేణు గోపాల్, ఉత్తమ్, కిరణ్, శివపాల్, సుజిత్, శివకుమార్, సోమశేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.

'దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్ర లేదు'

- ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి పాత్ర లేని బీజేపీ, ఆ పార్టీ నేతలు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నట్లు దేశ చరిత్రలో లేని వారు నేడు చరిత్రను వక్రీకరించి తామే నిజమైన దేశ భక్తులుగా కేవలం ఓట్ల కోసం మార్కెటింగ్ చేసుకోవడం దుర్మార్గమని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ దుయ్యబట్టారు. గురువారం హిమాయత్ నగర్, లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డాక్టర్ దిడ్డి సుధాకర్ పాల్గొని, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దేశ ప్రజలకు హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ కల్పిస్తున్న భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని, మన స్వాతంత్ర్య పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఎంఏ.మజీద్, మహిళా విభాగం అధ్యక్షులు జిల్లోజు హేమ, యువజన విభాగం అధ్యక్షులు మల్లంగి విజయ్, దివ్యంగా విభాగం అధ్యక్షులు దర్శనం రమేష్, అధికార ప్రతినిధులు జావేద్ షరీఫ్, ఫణిసుందర్, నేతలు ఎహసాన్ అబ్బాస్, ఎండి.సోహైల్, కొడంగల్ శ్రీనివాస్, ఎస్.ఎన్.రెడ్డి, సతీష్, సలావుద్దీన్, శివ, జైసింగ్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ వివక్షపూరిత విధానాలు దేశానికి హానికరం'



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

అట్టడుగు వర్గాలపై వివక్ష, శత్రుత్వం, హింసను ప్రేరేపించడం వంటి బీజేపీ వివక్షపూరిత విధానాలు దేశానికి హానికరమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం హిమాయత్ నగర్, ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవాలలో వి.ఎస్.బోస్ పాల్గొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం, దాని ఆదర్శాలు భారతదేశ పురోగతికి కారణమని, అలాంటి భారత రాజ్యాంగాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు ధ్వంసం చేయడానికి పూనుకోవడం సిగ్గుచేటని, దీంతో పాటు ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులను కాలరాయడం ప్రమాదకరమన్నారు. అనంతరం సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి మాట్లాడుతూ పేదరికం, నిరుద్యోగం, కార్మిక, రైతుల సంక్షేమం వంటి సమస్యలను పరిష్కరించడంలో మోదీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తన మతతత్వ అజెండాను అమలు చేయడం కోసం భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి బి.స్టాలిన్, కార్యవర్గ సభ్యులు నెర్లకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, నేతలు ఆర్.బాలకృష్ణ, కళ్యాణ్, చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు, సమగ్రతకు కృషి చేయాలి

- పర్యావరణ వేత్త డాక్టర్ జయసూర్య



నవతెలంగాణ-ముషీరాబాద్

స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేస్తూ, వాటిని కాపాడుకోవడానికి అందరూ కృషి చేయాలని పర్యావరణవేత్త డా. జయాసూర్య అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని హైదరాబాద్ జిందాబాద్ కార్యాలయం వద్ద 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జయ సూర్య హాజరై జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాల స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకోసం పాటుపడాలన్నారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు అందరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వీరయ్య, నాయకులు శ్రీనివాసరావు, మోహన్ నాయుడు, రాజమౌళి, సంగీత, మేఘన, అస్మిత, సుకుమార్, ఎం శ్రీనివాసరావు, గోపాల్, రమేష్, శంకరయ్య, బబ్లు, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

దయారా మార్కెట్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-ముషీరాబాద్

భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొ కేర్ ఆధ్వర్యంలో గురువారం రాంనగర్ దయారా మార్కెట్ బంధన్ ఫంక్షన్‌హాల్ వద్ద ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అంతకుముందు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వైద్య శిబిరంలో బీఎండీ, పీఎఫ్టీ, జీఆర్‌బీఎస్, వెయిట్, బీపీ , ఎస్‌పి02 ఈసిజి తదితర వైద్య పరీక్షలను చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందచేశారు. ప్రొ కేర్ వైద్యులు డాక్టర్.మహ్మద్ వసీమ్, డాక్టర్.జె.వినోద్ కుమార్, డాక్టర్.మహ్మద్ అబ్దుల్ రావూఫ్ లు మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 50 శాతం రాయితీతో అన్ని రకాల లాబ్ పరీక్షలను చేస్తామన్నారు. ప్రొ కేర్ వైద్యులు డాక్టర్.మహ్మద్ వసీమ్, డాక్టర్.జె.వినోద్ కుమార్, డాక్టర్.మహ్మద్ అబ్దుల్ రావూఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో మౌలనా ఫసి నద్వి, మహ్మద్ లతీఫ్, మహ్మద్ ఖాజా, ఇమ్రాన్ ఖురేషి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జైసింహా, షేక్ అబ్దుల్లా సాహిల్, కొండా శ్రీధర్‌రెడ్డి, ఎయిర్‌టెల్ రాజు, మహ్మద్ అలీ, శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జెండా పండుగ



నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గురువారం ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఇన్‌చార్జి ఆర్ఎంఓ డాక్టర్ నజియా నౌషిన్ సిద్దిఖా, డాక్టర్ రత్నమాల, డాక్టర్ శ్రీలత, డాక్టర్ క్రాంతి కిరణ్, వైద్యులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోషామాల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుడు తెలంగాణ శేఖర్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్ దూత్, ఆర్ఏ వినోద్ కుమార్, అలం, అశోక్ హనుమంత తదితరులు పాల్గొన్నారు.



కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో

కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో

కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ సాధన, డాక్టర్ సంతోష్ బాబు, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ సౌజన్య దేవి, వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బేగంబజార్‌లో..

బేగం బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పానీపూర క్లస్టర్ ఎస్‌పిహెచ్ఓ డాక్టర్ శశికళ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్ కుమార్, డిఓ శివ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అబిడ్స్‌లోని జీహెచ్ఎంసీ గోషామాల్ సర్కిల్-14 డీప్యూటీ కమిషనర్ విద్యాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ప్రబోధ్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజాఏక్త పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, మోహన్ గౌడ్, గోవింద రావు, నరేష్ గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మంగళ్ హాట్ వనస్థలి స్కూల్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన వనస్థలి స్కూల్స్ చైర్మెన్ ఆర్ అంకిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు.

స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవడం అభినందనీయం..



నవతెలంగాణ-ధూల్‌పేట్

స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ జి వెంకట రామిరెడ్డి అన్నారు. కిషన్ బాగ్ సిఖ్ చౌని గురుద్వారా సాహెబ్ పరంవాల ఆర్గనైజర్ చరణ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పరంవాల అధ్యక్షులు సుఖేందర్ సింగ్, అష సింగ్ బాగ్ అధ్యక్షులు హర్పాల్ సింగ్, కమిటీ సభులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు చేసే సేవా కార్యక్రమాలను అభినందించారు.



నవతెలంగాణ-అంబర్‌పేట

యంగ్ మాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, నాయకులు యశ్వంత్, పెంటం రాజు, తిరుపతి గుప్తా, తదితర నాయకులు పాల్గొన్నారు.



నల్లకుంట నరసింహ బస్తీలో

నల్లకుంట నరసింహ బస్తీలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పీసీసీ ప్రధాన కార్యదర్శి లకుపతి యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, చందు పటేల్, తదితర నాయకులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, సీనియర్ నాయకులు సదానందు, బబ్లు సింగ్, అంటో తదితర నాయకులు పాల్గొన్నారు.



కాచిగూడ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీనియర్ నాయకులు నాగేందర్ బాబ్జి, బబ్లు సింగ్, అంటో తదితర నాయకులు పాల్గొన్నారు.



77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మాజీ పీసీసీ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతరావు నివాసంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, దిడ్డి రాంబాబు, గరిగంటి శ్రీదేవి రమేష్, పులి జగన్, పీసీసీ కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, శంభో శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, కోటం అనిల్ కుమార్, రావుల సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



సాయిదత్త ఆస్పత్రిలో

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సాయి దత్త ఆస్పత్రిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు నర్సులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో..

ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీసీపీ నరసయ్య, వైస్ చైర్మన్ మణికొండ ప్రార్థన ముఖ్య అతిథి హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అధికారులు శంకర్ ,చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ఫాతిమా, రామంజుల, బాలరాజు, మమత ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో మహేందర్, రాములు అంబర్ పేట్ నియోజకవర్గలో వివిధ బస్తీలలో, లేబర్ అడ్డాలో జాతీయ ముువ్వన్నెల జెండాను ఎగరవేశారు.



మౌనిష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, శ్రీమంతు గిరి, చందు పటేల్, నరేష్ గౌడ్ తదితరులున్నార.



నవతెలంగాణ-ధూల్ పేట్

కిషన్ బాగ్ డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయంలో నియోజక వర్గం యూత్ అధ్యక్షులు సాయి కిరణ్‌తో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరించిన నాయకులు ఖలీద్ అహ్మద్, ఇస్మాయిల్, అక్రమ్, యూసుఫ్, రాషెడ్, రామ్, మహేశ్, బబ్లూ సింగ్, మున్సిపల్ కార్మికులు తదితరులు..



సెయింట్‌బాయ్స్ టౌన్ హైస్కూల్‌లో

పాతబస్తీ జాహనుమ సెయింట్ బాయ్స్ టౌన్ హై స్కూల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్ షో రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు..



ఉస్మానియా ఆటో స్టాండ్..

సీఐటీయూ ఉస్మానియా ఆస్పత్రి ఓ.పి.గేట్ ఆటో స్టాండ్ వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్, ట్రాఫిక్ ఏ ఎస్ఐ ప్రభాకర్, ఆటో డ్రైవర్లు అక్తర్, హమీద్, ఆంజది తదితరులు..



పాతబస్తీ మదీనా సర్కిల్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మహ్మద్ ఇలియాస్ బుఖారీ, స్థానిక నాయ కులతో కలిసి భారత జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ..



నెహ్రూ జూ పార్క్‌లో..

నెహ్రూ జూ లాజికల్ పార్క్‌లో అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన పార్క్ డైరెక్టర్, క్యురేటర్ డాక్టర్ సునీల్ ఎస్ హిరేమత్..



చుడీ బజార్ లో..

గోషామహల్ చుడీ బజార్ అరుంధతి సేవా మండలిలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అధ్యక్షుడు ఎం.కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం. ధర్మేందర్, ఉపాధ్యక్షులు డి.వెంకటేష్, జాయింట్ సెక్రటరీ ఓ.కిషోర్, కోశాధికారి దేవేందర్, ఆర్గనైజర్ కార్యదర్శి డి.నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు..

ముషీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం లోని పలు డివిజన్‌లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని, జాతీయ పతాకావిష్కరణ చేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేష్ ముదిరాజ్ ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గాంధీ నగర్‌లో..



గాంధీనగర్ డివిజన్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకలలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, రాజు, ముత్యాలు, దామోదర్, ఎం.ఉమేష్, సత్తి రెడ్డి,సురేష్,బాల కృష్ణ,మహమూద్,శివ కుమార్, నవీన్ కుమార్,లక్ష్మణ్ యాదవ్,సాయి కుమార్, ఆనంద్ రావు,హనుమంత్, తదితరులున్నారు.



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో స్వాతంత్ర దినో త్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

నవతెలంగాణ 2
నమస్తే తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

సీఐటీయూ నాయకునికి నిమ్స్ బెస్ట్ ఆఫ్ లక్ అవార్డు



నవతెలంగాణ - బంజారాహిల్స్

నిమ్స్ ఆస్పత్రిలో డైరెక్టర్ డాక్టర్ నగిరి బీరప్ప, ఎమ్మెస్ నిమ్మ సత్యనారాయణ, డీన్ లీసా రాజశేఖర్లు పాల్గొని జాతీయపతాకావిష్కరణ చేశారు. గౌరవ వందనం సెక్యూరిటీ సిబ్బంది నుండి పొందిన అనంతరం ఉద్యోగంలో ఉత్తమ విధి విధానాలు ప్రదర్శించిన వారికి ప్రతి ఏటా అందించే"నిమ్స్ బెస్ట్ ఆఫ్ లక్ అవార్డును సీఐటీయూ నాయకులు వెంకటేష్ అందుకున్నారు. వెంకటేష్ మాట్లాడుతూ...విధుల్లో పక్షపాతం లేకుండా నీతి నిజాయితీ తో విధులు నిర్వహించిన తనకు ఈ అవార్డు వచ్చిందని.. పనిలో తాను మరింత మెరుగ్గా చేసే అవకాశాన్ని గుర్తు చేసిందని తెలిపారు.

ఘనంగా శోభన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి జన్మదిన వేడుకలు తార్నాకలోని ఆయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి , పవన్ కళ్యాణ్ ,నవీన్ రెడ్డి, మినీ లారీ అసోసియేషన్ సభ్యులు, వివిధ పార్టీల ముఖ్య నేతలు కార్యకర్తలు నాయకులు పాల్గొని శోభన్ రెడ్డిని శాలువాతో సత్కరించి పూల బోకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేకు ను కట్ చేసి అన్నదానం నిర్వహించారు.అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు శోభన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మువ్వన్నెల రెపరెపలు

- నగరంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- పలు చోట్ల జెండా ఎగురవేసిన ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-ఓయూ

అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగినప్పుడే దేశానికీ స్వాతంత్రం లభించిన నిజమైన సార్థకత లభిస్తుందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కార్పొరేటర్ సామల హేమ, రాసూరి సునీత యువ నేత రామేశ్వర్ గౌడ్, సీతాఫలమండీ ఆస్పత్రి వైద్యాధికారులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వేడుకల్లో పద్మారావు గౌడ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-కంటోన్మెంట్

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాత బోయిన్‌పల్లి రెయిన్ బో కాన్సెప్ట్ హై స్కూల్ లో గురువారం విద్యార్థులు ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తి ప్రేరేపిత ప్రదర్శనలు చేశారు. భారత్ మాత నత్యాలు , అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ ,మహాత్మా గాంధీ, నెహ్రూ ల వేషధారణలతో విద్యార్థులు ఆహుతులను అలరించారు అంతకు ముందు విద్యార్థులు ఎన్‌సీసీ పెరేడ్ కవాతులు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నాగూర్ బాబు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రోత్సహిస్తున్నామని సామాజిక కార్యక్రమాలు కూడా విద్యార్థులు చేపడుతుంటారని తెలిపారు.



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్‌లోని పలు కాలనీలలోని ప్రధాన కూడళ్ల వద్ద కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ జాతీయ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారులకు మిఠాయి పంపిణీ చేశారు.



నవతెలంగాణ -కంటోన్మెంట్

పాత బోయిన్‌పల్లిలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పలు కాలనీలలో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మహనీయుల సేవలను స్మరించి పిల్లలకు మిఠాయిలను పంచిపెట్టారు ఈ సందర్భంగా పలు కాలనీల ప్రతినిధులు కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించారు .



నవతెలంగాణ-కంటోన్మెంట్

స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు మరువరానివని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గుర్తు చేశారు. గురువారం నియోజకవర్గంలోని పల ప్రాంతాలలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మహనీయులను చేసిన త్యాగాలను స్మరించారు. మహనీయుల త్యాగాలని గుర్తుంచుకోవాలన్నారు.



నవతెలంగాణ-బేగంపేట

అమీర్‌పేట్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్ఎస్‌రావు, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, పీపీసీ ఇన్‌చార్జి రజనీకాంత్, ఎస్ఎస్ రెడ్డి, గోదాస్ నవీన్, సత్యనారాయణ, ప్రతాప్ నాయక్, కష్ణ యాదవ్, అన్నంజీత్ కౌర్, కిషన్, రాజేష్, అర్పుత్, నరేష్, దుర్గ, దీపక్, శ్రీవేణి, పద్మావతి, సుకన్య ఘనంగా నిర్వహించారు.



ఓయూలో జెండా ఎగురవేసిన దాన కిషోర్

నవతెలంగాణ-ఓయూ

ఓయూ చారిత్రాత్మక ఆర్ట్స్ కళాశాల ముందు వర్సిటీ ఇంఛార్జ్ వీసీ దానకిశోర్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, ఉద్యోగులను ఉద్దేశించి దానకిశోర్ ప్రసంగించారు. స్వతంత్ర్య సమరయోధుల త్యాగాలను మననం చేసుకోవాలని అన్నారు. వందేమాతర ఉద్యమం, క్విట్ ఇండియా లాంటి ఎన్నో ఉద్యమాల్లో ఓయూ కీలక భూమిక పోషించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం , సమ్మిళిత, సమానత్వ సమాజాన్ని పెంపొందించడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మానవీయ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం ద్వారా దేశ నిర్మాణానికి నిరంతరం పాటుపడాలని పిలుపునిచ్చారు దేశ నిర్మాణం కోసం పనిచేస్తున్న అధ్యాపకులకు కతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయాన్ని సజావుగా నడిపటంలో కీలక పాత్రపోషిస్తున్న బోధనేతర సిబ్బందిని ప్రశంసించారు. ప్రత్యేక అతిథులుగా ఇస్రో శాస్త్రవేత్తలు డాక్టర్ పి. శ్రీలత, పి. ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సయ్యదా తలత్ సుల్తానా, ఆయా ఫ్యాకల్టీల డీన్లు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - బంజారా హిల్స్

పంజాగుట్ట ప్రధాన చౌరస్తాలోని కార్మికుల అడ్డా వైయస్సార్ విగ్రహం వద్ద కార్మికులతో కలిసి ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి విజయ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ రెహమత్ నగర్ డివిజన్ ఇంద్ర నగర్ ఫేస్ 1, కార్మిక నగర్, రహమత్ నగర్ చౌరస్తా లో జాతీయ జెండా ఎగరవేశారు. అలాగే బోరబండ డివిజన్ వినాయక రావు నగర్, ఎస్ ఆర్ టి నగర్, సైట్ 3, వీకర్ సెక్షన్ లో జాతీయ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు అరుణ్ కుమార్, యువకులు పాల్గొన్నారు.





నవతెలంగాణ - జూబ్లీహిల్స్ .

జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రహమత్ నగర్ లోని బంగారు మైసమ్మ టెంపుల్ వద్ద జాతీయ జెండా ఎగరవేశారు. అలాగే కమాన్ గల్లి, గాంధీ విగ్రహం, జవహర్ నగర్, వెంగళరావు నగర్ తదితర ప్రాంతాలలో జాతీయ జెండా ఎగురవేసి, అనంతరం పిల్లలకు, స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు.





నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్‌లోని పలు బస్తీల వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాలను బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, సతీమణి హబీబా సుల్తానా స్థానిక నాయకులతో కలిసి ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆమ్రపాలి కాట, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగరవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ పోలీసు వందనం స్వీకరించారు. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన త్యాగధనులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... భారత జాతీయ స్ఫూర్తితో, శాంతియుత పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలు, అమరుల ఆశయాలను నెరవేర్చే దిశగా, తెలంగాణ ఫలాలను అర్హులందరికీ అందించాలన్న ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీని ఆర్థికంగా ఆదుకోవడానికి రూ. 1100 కోట్ల రూపాయల నిధులను కేటాయించి అండగా నిలిచిందని, అదేవిధంగా రాష్ట్ర బడ్జెట్‌లో బల్దియాకు రూ.3,065 కోట్లను కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆమ్రపాలి కాట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, కూకట్ పల్లి జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ అగర్వాల్, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరిష్, కే శ్రీనివాసరావు, శివకుమార్ నాయుడు, యాదగిరి రావు, సత్యనారాయణ, నళిని పద్మావతి, గీతా రాధిక, సరోజ, పంకజ, మంగతాయారు, సి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, ఎంటమాలజీ డాక్టర్ రాంబాబు, సీసీపీ శ్రీనివాస్, సి.ఇ దేవానంద్, డిప్యూటీ సి ఈ కె ఎస్ రెడ్డి, ఎస్ డబ్లు ఎం ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ ఎస్ ఈ, ఈ ఈ చీఫ్ అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేష్ రెడ్డి, జాయింట్ కమిషనర్ ఎస్ బి ఎం కష్ణ కుమారి, జాయింట్ కమిషనర్ హెల్త్

క్రీడాకారులు పతిభను చాటాలి : ఎమ్మెల్యే తలసాని



నవతెలంగాణ-బేగంపేట్

టోర్నమెంట్‌లను వేదికగా చేసుకొని క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం మోండా డివిజన్ ఆదయ్య నగర్ గ్రౌండ్ ఒక రోజు వాలీబాల్ టోర్నమెంట్ ను ఆయన జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీలలో తరచుగా పాల్గొంటూ తమ నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించే విధంగా కషి చేయాలని కోరారు. మొత్తం 6 టీమ్ లు పాల్గొంటున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు ఆకుల రూప,



నవతెలంగాణ-ఓయూ

తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి జెండా ఎగుర వేశారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు, జీహెచ్ఎంసీ కార్మికులు పాల్గొన్నారు.



శ్రీ చరణా కమ్యూనికేషన్స్‌లో స్వాతంత్ర్య వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నల్లకుంటలోని శ్రీ చరణా కమ్యూనికేషన్స్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీచరణా కమ్యూనికేషన్స్ సీఎండీ బుస్సా శ్రీనివాస్ గుప్త జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతి స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానేతలు వారి జీవితాలను అంకితం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్య వచ్చిందని గుర్తు చేశారు. బానిస సంకెళ్ల తెంచుకున్న రోజు, స్వేచ్ఛావాయువులు పంచిన రోజన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చరణా కమ్యూనికేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - బంజారాహిల్స్

వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ మన్నె కవిత రెడ్డి ఆధ్వర్యంలో వెంగళరావు పార్క్ ఇతర జిహెచ్ఎంసి పార్కుల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకున్నారు. ఐక్యతతో ఉంటే ఏ పనైనా సులువుగా చేయవచ్చని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. వర్షాకాలం సీజన్‌లో తలెత్తే అనారోగ్య సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలంటూ చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరించారు.



ఐక్యతే బలం.. దానిని కాపాడుకునేందుకు శపథం చేయాలి



- ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి అండ్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మెన్ నందమూరి బాలకృష్ణ

నవతెలంగాణ - బంజారా హిల్స్

ప్రజల మధ్య ఐక్యతే దేశానికి బలమని దానిని కాపాడుకుందామని శపథం చేయాలని ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి అండ్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మెన్ నందమూరి బాలకష్ణ పిలుపునిచ్చారు. ఆస్పత్రిలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకూ ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది మార్చ్ ఫాస్ట్ చేయడం ద్వారా వందన సమర్పణ చేశారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణపై ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన స్వేచ్ఛ కోసం పోరాడిన మహనీయులెందరోనని, వారి ఆకాంక్షలన్నింటినీ నిలబెట్టుకోవడం మన బాధ్యతని తెలిపారు. దేశ అభివద్ధి యువతతోనే సాధ్యమని అదే సందర్భంలో మన సంస్కతి విలువలను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. గత 24 సంవత్సరాలుగా క్యాన్సర్ రోగులకు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సేవలు అందిస్తోందని వివరించారు. అలానే గ్రామీణ ప్రాంతాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తోందని, త్వరలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా హాస్పిటల్ నిర్మాణాన్ని పూర్తి చేసి అక్కడి రోగులకు సేవలు అందిస్తామని ప్రకటించారు. హాస్పిటల్ నిర్వహణలో సహకరిస్తున్న ప్రభుత్వాలతో పాటూ అందరికీ ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన రోగులకు, చిన్నారులకు మిఠాయిలను నందమూరి బాలకష్ణ స్వయంగా పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు జెయస్ ఆర్ ప్రసాద్,సీఈఓ డా.కె కష్ణయ్య, ఎండీ డా.టియస్ రావు,సి ఓ ఓ సునీల్ టాండన్, ఎమ్మెస్ డా.ఫణికోటేశ్వరరావు, అసోసియేట్ డైరెక్టర్ అకాడమిక్స్ డా. కల్పనా రఘునాథ్, పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్,పారా మెడికల్ సిబ్బంది,రోగులు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఇఎస్‌సీఐలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జీ.రామేశ్వర్ రావు భారత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు వందేమాతరం, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రామేశ్వర్‌రావు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా సిద్ధించిన మహోన్నతమై భారతదేశాన్ని ఈ నాటి యువతరం గౌరవించడం నేర్చుకోవాలని గుర్తు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని పెంపొందిచుకోవాలని తెలిపారు. కాలేజ్ స్థాపించిన గత నలభై ఏండ్లలో దేశవిదేశాలకు చెందిన లక్షలాది మంది అభ్యర్థులకు ఇంజనీరింగ్‌కు సంబంధించిన అనేక విషయాలతోపాటు ప్రస్తుత సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా సైతం విశ్వవిద్యాలయంగా మార్పు చెందే రోజులు త్వరలోనే వస్తాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈఎస్‌సీఐ సిబ్బందికి వచ్చే అన్ని బెనిఫిట్స్‌ను త్వరలోనే అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.జగన్ మోహన్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, వెంకట శాస్త్రి, లక్ష్మి కాంతారావుతోపాటు వివిధ ఫ్యాకల్టీ సభ్యులు, పలువురు అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

అందరికీ అందుబాటైన రీతిలో వైద్య సేవలందించడమే లక్ష్యం

- ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సీనియర్ వైద్య నిపుణులు న్యూరో సర్జన్ డా. రంగనాథం



నవతెలంగాణ - బంజారాహిల్స్

అందరికీ అందుబాటు ధరల్లో వైద్య సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తానని అమీర్‌పేట ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సీనియర్ వైద్య నిపుణులు న్యూరో సర్జన్ డా. పైడి రంగనాథం అన్నారు. గురువార ఆస్పత్రిలో మెడికల్ డైరెక్టర్,ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్ సుష్మారాణితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. హాస్పిటల్ సెక్యూరిటీ సిబ్బందితో కలిసి గౌరవవందనం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అయితే ప్రస్తుత తరుణంలో ఈ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను నిలబెట్టుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. ఆరోగ్య సేవల రంగంలో దేశం ఇప్పటికే ఎంతో అభివద్ధి చెందిందని అయితే అందరికీ అందుబాటులోకి ఆధునిక వైద్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఎంతగానో కషి చేస్తుందని భవిష్యత్తులోనూ ఈ దిశగా సాగుతుందన్నారు. అనంతరం హాస్పిటల్ రోగులకు, చిన్నారులకు, సిబ్బందికి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

సైనిక్‌పురిలో సినీ హీరో సుధీర్ బాబు సందడి



నవతెలంగాణ-కాప్రా

సైనికురిలో ఓ సెలూన్ ఓపెనింగ్ కార్యక్రమానికి వచ్చిన హీరో సుధీర్ బాబు గురువారం సందడి చేశారు. కాప్రా, సైనిక్‌పురిలో ఏర్పాటుచేసిన కె క్యూ సెలూన్‌ను ఆయన ప్రారంభించారు. దేశంలోనే కంప్లీట్ ఫ్యామిలీ లగ్జరీ సెలూన్‌గా పేరుగాంచిన కె క్యూ సెలూన్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని సుధీర్ బాబు అన్నారు. నిర్వాహకులైన తన మిత్రులు మునీర్ ఎస్.కె , ప్రియా ఎస్.కె లను అభినందించి ఆల్ ది బెస్ట్ చెప్పారు. వారు భవిష్యత్తులో నగరంలో మరిన్ని బ్రాంచులు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. సెలూన్‌తో పాటుగా బ్రైడల్ స్టూడియో ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. నిర్వాహకులు మునీర్ ఎస్.కె, ప్రియా ఎస్.కె మాట్లాడుతూ స్కిన్ హెయిర్ మేకప్ నెయిల్స్ అలంకరణతో పాటుగా నగరంలో ఎక్కడా అందుబాటులో లేని కొరియన్ ట్రీట్మెంట్, హైడ్రా ఫెషియల్స్ చేయడం తమ ప్రత్యేకత అన్నారు.

సంస్కృతికి, సాంప్రదాయాలకు పుట్టినిల్లు భారతదేశం

- బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

సంస్కృతికి, సాంప్రదాయాలకు పుట్టినిల్లు భారతదేశమని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ కార్పొరేషన్ కార్యాలయంతో కాలనీలలో, పాష క్రికెట్ అకాడమీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మేయర్ జాతీయ జెండావిష్కరణ చేశారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కమీషనర్ జీ.రామలింగం, కార్పొరేటర్లు, అధికారులు,పాష క్రికెట్ నిర్వాహకులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నాగారం సెరినిటీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కీసర

ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈ స్వాతంత్ర్య దినమని, అలాంటి మహనీయులు ఆశయాలను పాటిస్తూ భావితరాలకు మార్గనిర్దేశకులుగా నిలవాల్సిన అవసరం ఉందని నాగారం సెరినిటి పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి తెలిపారు. గురువారం పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉత్తేజ్ పూర్వకమైన దేశభక్తి గేయాలతో విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ముఖ్య కార్యదర్శి నోముల వసంత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారం పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో

నాగారం పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్ర రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం అభివృద్ధికి కౌన్సిలర్లు, రాజకీయ నాయకులు రాజకీయాలకతీతంగా ఎల్లవేళలా కృషి చేయాలని కోరారు. రాంపల్లి వార్డ్ ఆఫీసులో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, కమిషనర్ జి.రాజేంద్రకుమార్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ గోపీకష్ణ కాలనీలో

నాగారం మున్సిపాలిటీ గోపీకష్ణ కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, కౌన్సిలర్ అన్నంరాజు, సుమిత్ర సురేష్, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుముప్పు శ్రీనివాస్ రెడ్డి ,20 వార్డు అధ్యక్షులు రామారావు, గోపీకష్ణ కాలనీ అధ్యక్షులు కొమురయ్య , కాలనీ వాసులు, పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



జవహర్ నగర్‌లో..

నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో ఉదయాన్నే ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలను పంచి పెట్టారు.

మున్సిపల్ కార్యాలయంలో...

జవహర్ నగర్ మునిసిపల్ కార్యలయంలో నగర మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డిప్యూటి మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కమీషనర్ తాజ్ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, డిఈ మాధవ చారి, మేనేజర్ నగేష్ బాబు, రెవెన్యూ అధికారి ప్రభాకర్, టిపిఎస్ స్రవంతి, జె ఏ ఒ సంగీత మాధురి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కష్ణప్ప, పాండు, క్రిష్టారెడ్డి, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఎగురవేశారు.

బాబు జగ్జీవన్ రామ్ కమిటి ఆధ్వర్యంలో....

అంబేద్కర్ నగర్ లోని బాబు జగ్జీవన్ రావ్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. కమిటీ అధ్యక్షుడు న్యాక్లపల్లి నరేందర్, సదానంద్, ఆనంద్, స్వామి, నరసింహ, వెంకట నరసయ్య, విజయ్, నీలం వెంకటేష్, వెంకటేష్, శ్రవణ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

న్యూ అంబేద్కర్ నగర్ లో...

న్యూ అంబేద్కర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కాలనీ అధ్యక్షుడు అబ్బగొని మహేష్ గౌడ్ ఆవిష్కరించారు. కొంగరి మల్లేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, చంద్రమౌళి, నరేందర్, పద్విరాజ్, శ్రావణ్, సోమయ్య, వెంకటేష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్ మాల మహానాడు ఆధ్వర్యంలో

అంబేద్కర్ నగర్ మాల మహానాడు ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షుడు కొచ్చర్ల వెంకటాద్రి, ఉపాధ్యక్షుడు బొంతల సుధాకర్.



అంబేద్కర్ నగర్ మాల మహానాడు ఆధ్వర్యంలో

పోచారం మున్సిపల్ పరిధిలో..

నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని అధికారులు ఎగుర వేశారు. జాతినేతల త్యాగాలను కొనియాడారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ కొండల్ రెడ్డి, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ రవి, సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ శ్రీదేవి జాతీయ పతాకాలను అవిష్కరించారు.

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ అండ్ గట్టు మైసమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-ఘట్కేసర్ రూరల్

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ అండ్ గట్టు మైసమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘట్కేసర్‌లోని అంబేడ్కర్ విగ్రహం ముందు త్రివర్ణ పతాకాన్ని అంబెడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మేకల దాస్ ఆవిష్కరించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మేకల దాస్ మాట్లాడుతూ మనందరం జీవిస్తున్న జీవితం స్వాతంత్ర సమరయోధులు చేసిన కృషి ఫలితంగానే అని తెలియజేసారు. సంఘం కార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ మీసాల అరుణ్ కుమార్ పాల్గొని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గట్టు మైసమ్మ గుట్ట ఆటో స్టాండ్ అధ్యక్షులు మొహమ్మద్ బషీర్, ఎం.శ్రీను, కే.రాజు, పి.మల్లేష్ గౌడ్ , అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మల్కాజిగిరి

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మల్కాజిగిరి చౌరస్తాలో, మల్కాజిగిరి డివిజన్ ఈస్ట్ ఆనంద్ డివిజన్ ఎస్ఎండీసీలో 78వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమానికి హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్రనాథ్, నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ జీఎస్‌వీ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, టీకే శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



నాగారం పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో



నాగారం మున్సిపాలిటీ గోపీకష్ణ కాలనీలో



పోచారం మున్సిపల్ పరిధిలో..



ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ అండ్ గట్టు మైసమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో



మల్కాజిగిరిలో..

పీర్జాదిగూడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండావిష్కరణ చేసిన డిప్యూటీ మేయర్ కుర్ర



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో గురువారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాలకు చెందాలని అప్పుడే అమరులు కలలు కన్న భారత దేశ స్వప్నం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జాతీయ జెండావిష్కరణ చేశారు. మేయర్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేటి ఈ స్వాతంత్ర్య ఫలాలని అన్నారు. అమరుల స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే మనం వారికి అర్పించే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కమిషనర్ జీ.రామలింగం, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయం వద్ద జరిగిన జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే వివిధ కాలనీల్లో జరిగిన జెండావిష్కరణ కార్యక్రమాలలో పాల్గొని జెండావిష్కరణ చేశారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా రక్త దానం శిబిరం..



నవతెలంగాణ-జవహర్ నగర్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ అధ్యక్షులు కే కే చారీ అన్నారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, 28వ డివిజన్, శ్రీ లక్ష్మీనరసింహా స్వామీ కాలనీలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు కేకే చారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి, కింగ్ కోఠి వారి సహకారం తో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్, డివిజన్ అధ్యక్షులు బూడిద వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జనరల్ సెక్రెటరీ రామంచర్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ముక్కెర రవి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ భాషిపాక మహేందర్, కోశాధికారి నరేష్, ప్రధాన సలహాదారు చాట్ల శ్రీశైలం, మంద లక్ష్మీనారాయణ, సెక్రెటరీ లొంక రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి

- 10 శాతం రాయితీతో ఆర్టీసీలో అద్దెకు బస్సులు



నవతెలంగాణ-బోడుప్పల్

ఆర్టీసీ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావంతో కృషి చేయాలని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు గ్యారేజ్ పనితీరును గురువారం ఆయన సందర్శించి పరిశీలించారు. డిపో ఆవరణలో మొక్కను నాటి నీరు పోశారు. ఈడీ మాట్లాడుతూ సంస్థను మరింత అభివద్ధి పరిచేందుకు ఉద్యోగులందరూ సమిష్టి కృషి చేయాలన్నారు. ఓఆర్, ఈపీకే, కేఎంపీఎల్‌లను అధికంగా తీసుకురావాలన్నారు. ప్రయాణికుల ఆక్యుపెన్సీని పెంచడం ద్వారా సంస్థ పురోగతి చెందుతుందని అప్పుడే ఉద్యోగులకు అన్ని రకాల ఆర్థిక సదుపాయాలు కల్పించేందుకు వీలవుతుం దన్నారు. శ్రావణమాసంలో తీర్థ యాత్రలకు వెళ్లే భక్తులు, వివాహాది శుభకార్యాలకు 10 శాతం రాయికి తో పాటు ఎలాంటి డిపాజిట్ లేకుండానే అద్దెకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు చెప్పారు. అంతకు ముందు డిపో మేనేజర్ కే కవిత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కే కవిత, అసిస్టెంట్ మేనేజర్ సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరింటెంట్ అరుణ లక్ష్మీ, వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు శ్రీనివాస్, మహదేవి, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆల్వాల్ టౌన్‌లో జెండావందనం



నవతెలంగాణ-ఆల్వాల్

అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రాహుల్ దేవ్ సమక్షంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ మహనీ యులను త్యాగాలను గుర్తు చేస్తూ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయులు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎస్ ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జెండా పండుగ





విజయ హైస్కూల్ లో 'రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా'

నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుషాయిగూడ బస్ స్టాప్ నందు అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ముఖ్య సలహాదారులు పండాల శివకుమార్ గౌడ్ భారత మాత విగ్రహానికి పూలదండ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అసోసియేషన్ సభ్యులు పనగట్ల చక్రపాణి గౌడ్, చిత్తుల కిషోర్ గౌడ్, పంజాల బాబు గౌడ్, వాసుదేవ ముదిరాజ్, బ్రహ్మ చారి, చల్లా ప్రభాకర్, అనిల్ గుప్తా, చల్లా వెంకటేష్, దొంతం చందు, బింగి బిక్షపతి పాల్గొన్నారు.

శ్రీ భావనాఋషి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ

శ్రీ భావనాఋషి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, పద్మశాలి టౌన్ షిప్ సొసైటీ ముందు మెయిన్ గేట్ ఆవరణలో సొసైటీ అధ్యక్షులు సీత ఆంజనేయులు చే జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు.ఉపాధ్యక్షులు అతినగరం సుదేష్ , కార్యదర్శి పున్న రమేష్ , కోశాధికారి అవ్వారు రామకష్ణ , కార్యవర్గ సభ్యులు, కర్నాటి నాగభూషణం, గుర్రం విశ్వేశ్వర్ రావు, వీడేం సుదర్శన్ , బి శివలీల , గజం మల్లేశ్వరి తదితరులున్నారు.

విజయ హైస్కూల్ లో "రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా"

విజయ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల చైర్మెన్ కొప్పునూరు బసప్ప మాట్లాడుతూ ఎందరో వీరులు స్వాతంత్ర్య పోరాటంలో దేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టడం వల్ల మనకు ఈ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు లభించాయని తెలిపారు.కరస్పాండెంట్ రాజేశ్వర్ ,డైరెక్టర్ వీణ, ప్రిన్సిపాల్ వెంగబాబు, ప్రధానోపాధ్యాయులు పద్మావతి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మి నరసింహస్వామి కాలనీ అసోసియేషన్

చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి కాలనీ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షులు నరసింహ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాలనీ పెద్దలు భారత్ సాగర్, సెక్రటరీ జె సుధాకర్, కనకయ్య, శ్రీనివాస్, పరమేష్, రాజయ్య, దేవేందర్, తిరుమలరావు, ప్రవీణ్, దాము, శ్రీధర్, మల్లేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా ప్రెస్ క్లబ్‌లో..

కాప్రా ప్రెస్ క్లబ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవరకొండ బిల్డర్స్ యజమాని దేవరకొండ శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అశోక్, బాలరాజు, కోశాధికారి బాల్ రెడ్డి, ప్రెస్ క్లబ్ సీనియర్ జర్నలిస్టులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

మల్లాపూర్ డివిజన్ పరిధిలో..

మల్లాపూర్ డివిజన్ పరిధిలో వివిధ కాలనీలలో , కుల సంఘాల భవనాల్లో జెండా ఆవిష్కరించిన స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. వివిధ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర కారాగారం చర్లపల్లిలో పరేడ్ మైదానంలో..

నవతెలంగాణ-కాప్రా

కేంద్ర కారాగారం చర్లపల్లిలో పరేడ్ మైదానం నందు సూపరింటెండెంట్ సంతోష్ కుమార్ రాయ్ జాతీయ జెండా ఎగరవేశారు. పెరేడ్ కమాండర్ , డిప్యూటీ జైలర్ సామ సామంత రెడ్డి ఆధ్వర్యంలో గార్డింగ్ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. సదహ వాతావరణ కలగజేస్తూ విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. డైరెక్టర్ జనరల్ అఫ్ ప్రిసన్స్ తెలంగాణా రాష్ట్రం వారి నుండి స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని కేంద్రకారాగారం చర్లపల్లి తరపు నుండి ప్రశంసా పత్రాలు పొందిన వారిలో శ్రీ బి సత్తయ్య జైలర్ , కె కష్టారెడ్డి హెడ్ వార్డర్, ప్రకాష్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పొందిన వారిలో, బి. రాములు డిప్యూటీ జైలర్, శ్యాంసుందర్ రెడ్డి హెడ్ వార్డర్, సత్తయ్య వార్డర్, పద్మ డిప్యూటీ జైలర్, జూనియర్ అసిస్టెంట్,, ప్రశంసా పత్రాలు పొందారు.



శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కాలనీ అసోసియేషన్



కాప్రా ప్రెస్ క్లబ్‌లో..



కేంద్ర కారాగారం చర్లపల్లిలో పరేడ్ మైదానంలో..

అరుంధతి సంక్షేమ సంఘం ..

429 00

అరుంధతి సంక్షేమ సంఘం మల్లాపూర్ వారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ ఆమోదిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కష్ణ మాదిగ చిత్రపటానికి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పాలాభిషేకం చేశారు. అరుంధతి సంఘం అధ్యక్ష కార్యవర్గం యెడాల గణేశ్, టిక్క వెంకట ప్రసాద్, కాంపల్లి శివ, సీహెచ్ మురళీ, ఏ.మహేష్, బి.వినయ్, వై.కార్తీక్, మేకల రాజు, కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ..

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలా నగర్ ఆఫీసు నుండి నార్త్ కమలానగర్ చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించి ప్రతిజ్ఞ కార్యక్రమం చేశారు. దేశ సమగ్రతను కాపాడాలని, మత సామరస్యాన్ని కోరుతూ, సకల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడాలని, లౌకికతత్వాన్ని కాపాడాలని నినాదాలు చేస్తూ ప్రదర్శన జరిగింది. అనంతరం స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహిస్తూ ప్రసంగించారు. నేటి పాలకులు మనువాదాన్ని రాజ్యాంగ స్థానంలో తీసుకురావాలని కుట్ర పన్నుతున్నారని అన్నారు. ప్రముఖ రెజ్లర్ వినేష్ పోగొట్‌కు ఒలంపిక్స్ లో బంగారు పతకం రాకుండా వివక్షపూరితంగా కుట్ర చేశారని అన్నారు. ఇంతవరకు ప్రధానమంత్రి మణిపూర్ సందర్శించలేదని.. ఇది దేశ సమగ్రతకు హానికరం అని చెప్పారు. శివ నారాయణ, జయరాజ్, మెడికల్ రిప్రజెంటేషన్ నాయకుడు సతీష్, దుర్గా చారి, స్ఫూర్తి గ్రూపు యువ నాయకుడు గిరీష్ తదితరులు ప్రసంగించారు. చివరగా భారత రాజ్యాంగ పీఠికను అందరూ పిడికిలి బిగించి ప్రతిజ్ఞ చేశారు. వెంకటేశ్వరరావు, పి.బి చారి, రుక్కయ్య, రహీం, బాలు, శివన్నారాయణ, జయరాజ్, దుర్గా చారి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలు, మెమొరండాల కృషి ఫలితమే మౌలాలి డివిజన్ అభివృద్ధికి అధికారుల సహకారం

- కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



నవతెలంగాణ-నేరేడ్ మెట్

పది నెలలుగా ఎన్నో మెమోరాండంలు ఇచ్చి, ధర్నాలు చేసి, పదేపదే జోనల్ కమిషనర్ ఆఫీస్ చుట్టూ తిరగగా, మేయర్ ని కూడా కలిసి డివిజన్ పరిస్థితిని వివరించామని, ఎంపీ ఈటల రాజేందర్ ని కూడా కలిసి మౌలాలి సమస్యలు వివరించగా, వారంలో రెండుసార్లు జోనల్ కమిషనర్ రవికుమార్ ని ఒకసారి తాను, మరొకసారి గున్నాల చంద్రశేఖర్ యాదవ్ పట్టు వదలని విక్రమార్కుడిలా అధికారులను చుట్టూ పదేపదే తిరిగి కలవంగా వచ్చిన కృషి ఫలితమే మౌలాలి డివిజన్ అభివృద్ధికి అధికారుల సహకారం అందించారని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం కార్పొరేటర్ మాట్లాడు తూ జోనల్ కమిషనర్‌ను కలవడంతో 30 ప్రతిపాదనలకు, 11 ప్రతిపాదనలు ప్రాధాన్యత క్రమంలో ఆ రోడ్ల పరిస్థితిని వివరించగా, చివరకు 13వ తేదీన ఐదు శాంక్షన్ లు ఇవ్వడం జరిగిందని, సుమారు రూ. 2 కోట్ల 20 లక్షలతో మారుతీ నగర్ మెయిన్ రోడ్డు సుమారు రూ. 1 కోటి 20 లక్షలు, గాయత్రి నగర్ లక్షలు సాయిబాబా టెంపుల్ రోడ్డు రూ. 27 లక్షలు, ద్వారకామయి కాలనీ రోడ్డు, విఘ్నేశ్వర కాలనీ రోడ్డు, సుధా నగర్ కాలనీ రోడ్డు శాంక్షన్ లు ఇవ్వడం జరిగిందన్నారు. మిగతా 6 రోడ్లు కూడా ఈ నెల చివరలో ఇస్తామని చెప్పారన్నారు. మౌలాలి పరిస్థితిని గమనించి ఈ ఐదు రోడ్లు శాంక్షన్ ఇవ్వడం నిజంగా చాలా సంతోషమని ధన్యవాదాలు తెలియజేశారు.

ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఉప్పల్

ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐపీసీ నేషనల్ ప్రెసిడెంట్ కె బి శ్రీధర్, ముఖ్యఅతిథి నారగోని తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ వాసుదేవ్, వీపీ ఫౌండేషన్ చైర్ పర్సన్ నాదెండ్ల పద్మ, నేషనల్ అడ్వైజర్ ఫైనాన్స్ రాజు, నేషనల్ సెక్రెటరీ సమత, తెలంగాణ స్టేట్ పీఆర్వో కోయాడ శ్రీనివాస్, తెలంగాణ స్టేట్ సేవాదళ్ ప్రెసిడెంట్ పుష్పాంజలి, గ్రేటర్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ నాగేల్ల నవీన్, హైదరాబాద్ ప్రచార కార్యదర్శి బాలాజీ, క్యాంప్ ఆఫీస్ పీఆర్ఓ సరిత, సోషల్ సర్వీస్ జనార్ధన్, మాతదేవోభవ నేషనల్ సెక్రెటరీ కళ్యాణి, ఐపీసీ నాయకురాలు గడ్డంలక్ష్మీ, తులసి ఫౌండేషన్ చైర్మెన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కేసీసీ అధ్యక్షులు నాగిరెడ్డి సంజీవరెడ్డి మనుమరాలు అధిత్రి రెడ్డి. నవతెలంగాణ-కాప్రా

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

సెయింట్ ఆంథోనీ హై స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

సెయింట్ ఆంథోనీ పాఠశాల సుచిత్ర, కొంపల్లి బ్రాంచ్‌లలో 78 వ భారత్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు అనేక సంస్కృతి కార్యక్రమాలు దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందర రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధులు త్యాగాలను గుర్తుచేస్తూ వారు చేసిన త్యాగాలు మనలో స్ఫూర్తి నింపుకొని.. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్, 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎల్లమ్మబండలోని పలు కాలనీలల్లో, కార్యకర్తలతో కలిసి జెండా ఆవిష్కరణ చేయడం చేశారు. ఈ.సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవి, దుర్గేష్, ఖరీమ్, నవాస్, మహేష్, ఖాజా, కార్యకర్తలు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేసేది విద్యార్థులే

- ఎగ్జిక్యూటివ్ ఏజీఎం.రవికుమార్
- ఉల్లాసంగా ఉత్సాహంగా శ్రీ చైతన్య 'ఫ్రెషర్స్ పార్టీ' వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/దుండిగల్

విద్యార్థులు తలుచుకుంటే ఏ రంగంలోనైనా అసాధ్యాన్ని కుడా సాధ్యం చేయగలరని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం.రవికుమార్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్, ఐడీపీఎల్ సమీపంలోని చింతల్ బ్రాంచ్ 'శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ' వేడుకలు బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్‌లో విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసంగా..ఉత్సాహంగా కొనసాగింది. ఈ వేడుకలకు ఆయనతోపాటు ఏజీఎం.డి. నాగేశ్వర రావు, అసోసియేట్ ఎగ్జిక్యూటివ్ డీన్ శంకర్ రావు, అసోసియేట్ డీన్ సుమన్‌ల తోపాటు కళాశాల అధ్యాపక బృందం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న రంగాలలో ప్రతిభ కనబరచాలని ఆ దిశగా పట్టు కనబడిస్తే లక్ష్యాన్ని తప్పక చేరుకుంటారని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల మనోభావాలకనుగుణంగా ప్రోత్సహించాలని అప్పుడే వారు తమ కలలను సాకారం చేసుకోగలుగుతారు.ఏజీఎం.డి.నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో విద్యాబుద్ధులు నేర్పించి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. చదువు విషయంలో ఎక్కడ రాజీ పడకుండా విద్యార్థుల కృషితో అధ్యాపక బృందం కార్యదక్షతతో ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ ఈ ప్రాంతానికి తలమానికంగా నిలుస్తున్నామన్నారు. విద్యార్థులు ఆటపాటలతో ఎంతో సందడి చేశారు. ఉపాధ్యాయులు వారిలో ఉత్సాహాన్ని నింపారు. భవిష్యత్తులో రాణించే విధంగా విద్యార్థులకు పలు సూచనలు సలహాలను కళాశాల యాజమాన్యం వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో ఘనంగా జెండా పండుగ

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

నవతెలంగాన-సిటీబ్యూరో

78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐదు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

జిల్లా కలెక్టరు గౌతమ్ పొట్రు, అదనపు కలెక్టరు (లోకల్ బాడీస్) రాధిక గుప్తా, అదనపు కలెక్టరు (రెవిన్యూ) విజయేందర్ రెడ్డి, డిసిపి కోటి రెడ్డి పట్నం మహేందర్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించిన, జాతీయగీతం ఆలపించారు. అనంతరం నూతన తెలంగాణ రాష్ట్రీయ గీతాన్ని కూడా ఆలపించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమము ద్వారా ప్రజల వద్ద నుండి అభయస్థానం పథకంలో భాగంగా దరఖాస్తు స్వీకరించి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు ద్వారా లబ్ది చేకూరుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం క్రింద రాష్ట్ర బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్స్ ప్రభుత్వ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం గతేడాది డిసెంబర్ 9 నుంచి కల్పిస్తున్నట్టు తెలిపారు.

'అభయహస్తం' పథకంలో భాగమైన 'మహాలక్ష్మి' పథకం ద్వారా రూ.500 రాయితీపై వంట గ్యాస్ సిలిండర్ సరఫరా పథకానికి జిల్లాలో అర్హులైన 74 వేల 457 మంది లబ్దిదారులకు ఇప్పటి వరకు లక్ష 72 వేల 393 సిలిండర్లను పంపిణీ చేసినట్టు తెలిపారు. జిల్లా పౌర సరఫరా సంస్థ ద్వారా 2023-24 యాసంగి పంట కాలంలో 12 ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా ఒక లక్షా 40 వేల 471 క్వింటాళ్ళ ధాన్యము కొనుగోలు చేసి 30 కోట్ల 94 లక్షల రూపాయలను 2 వేల 554 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేసినట్టు తెలిపారు. 'గృహజ్యోతి' పథకం కింద జిల్లాలో అర్హులైన 2 లక్షల 33 వేల 515 మంది లబ్ధిదారులకు ప్రతినెలా 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితముగా సరఫరా చేయటం వలన వారు ఇప్పటి వరకు సుమారు 50 కోట్ల 12 లక్షల రూపాయల ఆర్థిక ప్రయోజనం పొందారు అని తెలిపారు. జిల్లాలోని 505 ప్రభుత్వ పాఠశాలలో 89 వేల 534 మంది విద్యార్థులు, జిల్లాలో వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 30 గురుకుల పాఠశాలలలో పదివేల 58 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వీరందరికి నాణ్యమైన విద్యను అందించడం కొరకు ప్రభుత్వం ప్రతి విద్యార్థి మీద సగటున రూ లక్ష వరకు వెచ్చిస్తుందని తెలిపారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలలో నూతనంగా 136 మంది ఉపాధ్యాయులను నియమించినట్టు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలలో స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో "అమ్మ ఆదర్శ పాఠశాల" కమిటీలను ఏర్పాటు చేశామని, ఈ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల మెరుగుదలలో భాగంగా విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లకు సంబంధించిన పనులను సుమారు రూ.12 కోట్ల ఖర్చుతో పూర్తి చేసినట్టు తెలిపారు.





గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచడానికి, వ్యవసాయరంగ అభివృద్ధికి, రైతుల సంక్షేమాన్ని మెరుగుపరచడానికి ప్రభుత్వం 'పంట ఋణమాఫీ పథకం' క్రింద అర్హులైన రైతు కుటుంబాలకు రూ.2 లక్షల వరకు ఋణమాఫీ చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకి జిల్లాలో రెండు విడతలలో రూ.17.81 కోట్ల పంట ఋణాలను మాఫీ చేయటం ద్వారా 3094 మంది రైతులకు లబ్ది చేకూరిందని తెలిపారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ప్రవేశపెట్టిన 'రైతుభీమా పథకం' ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో చనిపోయిన 545 రైతుల కుటుంబాలకు రూ.27 కోట్ల 25 లక్షలను నేరుగా వారి నామినీల బ్యాంకు ఖాతాలలో జమ చేసినట్టు తెలిపారు.

యువతలో నైపుణ్యాలు అభివృద్ధి చేసే ఉద్దేశంతో జిల్లాలో టాటా కంపెనీ సౌజన్యంతో పారిశ్రామిక శిక్షణా సంస్థలను ఆధునీకరిస్తున్నట్టు తెలిపారు. ఇందుకుగాను జిల్లాలోని అల్వాల్, మేడ్చల్, శామీర్పేట్ ఐటీలను ఎంపిక చేసి అందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు.

రోడ్లు, భవనాల శాఖ ద్వారా జిల్లాలో 384.08 కిలోమీటర్ల నిడివి గల రహదారులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రూ.26 కోట్ల 17 లక్షల అంచనా వ్యయంతో ప్రారంభించిన 15 పీరియాడికల్ రెన్యూవల్ పనులలో 14 పనులు పూర్తి చేసినట్టు తెలిపారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 'వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా పచ్చదనాన్ని 24 శాతం నుండి 33 శాతానికి పెంచడానికి లక్ష్యం నిర్దేశించుకున్నట్టు తెలిపారు. నీలగిరి ప్లాంటేషన్ ను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. మేడిపల్లి, దూలపల్లి, కండ్లకోయ, నారపల్లిలలో అటవీ బ్లాకులు, నాగారంలో పట్టణ ఉద్యానవనం అభివృద్ధి చేసినట్టు తెలిపారు

'స్వచ్ఛతనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5వ తేది నుండి 9వ తేది వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరుచుకుంటూ పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ వన మహోత్సవంలో భాగంగా అన్నిశాఖల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎంతో సంతోషిస్తున్నాను అని తెలిపారు. అనంతరం ప్రతిభావంతులైన జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసినారు.

వివిధ ప్రదర్శనలు...

కలెక్టరేట్ ప్రాంగణంలో వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేసినారు. ప్రాథమిక విద్య పై ప్రాముఖ్యత తెలియజేయుటకై పాఠశాల విద్యా శాఖ ఏర్పాటు చేసినారు. వ్యవసాయం లో ఏ పంటలు ఏ సీజన్లో వేస్తే అభివృద్ధి చెందుతారు అనే అవగాహన పెంపొందించేందుకు గాను, వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసినారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ప్రజలు సద్విని యోగ పర్చుకోవడానికి డి.ఆర్.డి.ఏ. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రోడ్డు రవాణా సంస్థ, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థ, పౌర సరఫరాల శాఖ ప్రదర్శనలు ఏర్పాట్లు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

స్కూళ్లల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లలో 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా.. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో..అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి దీప్తి రెడ్డి అధ్యక్షతన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 'సత్యవాణి విద్యానికేతన్' ఎస్ఆర్ నాయక్ నగర్ పాఠశాలకి జీడిమెట్ల ఎస్ఐ ఏ.హరీష్ కుమార్, అపురూప కాలనీ టీవీఆర్ మోడల్ హై స్కూల్‌కు శ్రీమతి అనిత మిశ్రా (చీఫ్ క్రికెట్ కోచ్, స్పోర్ట్స్ అథారి టీ ఆఫ్ ఇండియా)లు ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. పతాకావిష్కరణ అనంతరం చిన్నారులు స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను చాటే నృత్యాలను ప్రదర్శించి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. వందల సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల యొక్క ప్రతిభను చూసి ఎంతగానో ఆనందించారు. తమ పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసిన ఉపాధ్యాయుల బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి. కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సురా రవిచంద్ర రెడ్డి 78వ 'స్వాతంత్ర దినోత్సవ' శుభాకాంక్షలు తెలియజేశారు.



సూరారం 'లక్ష్యం ద స్కూల్' లో 78వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అనుపమ జెండా ఎగరవే శారు. అనంతరం స్వతంత్ర పోరాట వీరులను స్మరిస్తూ.. విద్యార్థిని విద్యార్థులు వేసిన వేషధారణలు, సంస్కృతి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తమ పిల్లల యొక్క ప్రతిభను చూసి వారి తల్లిదండ్రులు ఎంతగానో ఆనందించారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సూరారం నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో 78వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై రాజేష్ కుమార్ జెండాను ఆవిష్కరించారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహనీయుల ఆశయాలను సాధిద్దాం

- క్యాపిటల్ విద్యాసంస్థల డైరెక్టర్ తాటిచెర్ల హేమలత



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహనీయుల ఆశయాలను సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని క్యాపిటల్ విద్యాసంస్థల డైరెక్టర్ తాటిచెర్ల హేమలత సూచించారు.ఈ మేరకు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లోని కళాశాలలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె హాజరై విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందంతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని నిర్వహించిన వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు .అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

సీఎంఆర్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ సీఎంఆర్ పాఠశాలలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్, శ్రీమతి శ్రీ శ్రీశైలం సౌజన్య రెడ్డి హాజరై విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పాఠశాల ఆడిటోరియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఇచ్చిన పనిని సక్రమంగా నిర్వర్తించడమే విజయానికి సోపానమని తెలియచేసారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ శ్రీశైలం రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు దేశ స్వాతంత్ర్య సిద్ధికోసం చేసిన త్యాగాలకు విద్యార్థులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని, వారి కలల సాకారానికి అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంస్థాగత దినోత్సవంలో భాగంగా ఎన్నికైన విద్యార్థి నాయకులను సత్కరించి, బాధ్యతలను అప్పగించారు. సౌజన్య రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సమష్టి కృషి వల్ల సాధించబడినదని, దానిని నిలుపుకోవడానికి విద్యార్థులు ఐకమత్యంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు వివిధ అంశాలలో ఉన్నతిని సాధించాలని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య రేఖా తివారి మాట్లాడుతూ నాయకుడు అనేవాడు సమాజంలోని నూన్యతాభావాన్ని పోగొట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగుడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె శ్రీలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రోజమ్మ హాల్లో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తు యువ ఇంజనీర్లు చేతుల్లోనే ఉందని, చక్కని భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. అనంతరం కళాశాల సెక్రటరీ టి.వి రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కంటే ముందు ఉన్న రూల్స్‌ను వివరిస్తూ మన స్వాతంత్రం గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు దేశ భక్తి పాటలతో ఆకట్టుకున్నారు. కళాశాల ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా ప్రచారం" నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు బైక్ ర్యాలీ నిర్వహించారు. జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సరోజ రెడ్డి, అనురాగ్ రెడ్డి, పిఆర్వఓ రవి సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో ఘనంగా వేడుకలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురష్కరించుకొని, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విలేఖరుల బృందం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలు నియోజకవర్గం అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి శంకర్, యూనియన్ సలహాదారుడు దప్పురామస్వామిలు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...నిత్యం ప్రజలతో ప్రభుత్వానికి అధికారులకు వారధిగా పని చేసే జర్నలిస్టులకు నిజమైన స్వతంత్ర్యం అందలేదని పేర్కొన్నారు. సమాజంలో ఫోర్త్ పిల్లర్‌గా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్లు, స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ.. దేశానికి వారు చేసిన సేవలను, పోరాటాలు మరువులేని వని కొనియాడారు. యూనియన్ సభ్యులు బాలరాజ్, వెంకట్, నామా మోహన్, సాయిరాజ్, కుమార్ గౌడ్, సౌభాగ్యవతి, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం నిర్వహించిన పంద్రాగస్టు జెండా పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ .వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మెన్ మన్నె రాజు, మాజీ గ్రంథాలయ చైర్మెన్ నాగరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మహనుభావులు దేశం కోసం చేసిన త్యాగం గురించి నేటి యువత తెలుసుకుని, దేశ భవిష్యత్తు పౌరులుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, కూకట్‌పల్లి ఎమ్మెల్యే నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి, స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్లో జెండా అవిష్కరించారు. అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌ల్లో, అలాగే మూసాపేట్, గుడ్ షెడ్ రోడ్ దగ్గర జెండా అవిష్కరించారు. యువత స్వయం సమృద్ధి సాధించి, భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ వేదికపై నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, శిరీషా బాబురావు, మందాడి శ్రీనివాస్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులపైనే రేపటి దేశభవిత

- విశ్రాంత మండల విద్యాధికారి ఆంజనేయులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నేటి విద్యార్థులపై రేపటి దేశభవిత ఆధారపడి ఉందని కుత్బుల్లాపూర్ మండల విశ్రాంత మండల విద్యాధికారి ఆంజనేయులు అన్నారు.ఈ మేరకు 78 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం రంగారెడ్డినగ ర్ డివిజన్ పంచశీలకాలనీలోని కీర్తిశేషులు రవితేజ మూ డో వర్ధంతి సందర్భంగా రవితేజ ఫౌండేషన్ వ్యవస్థాపకు లు జింకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో (2023 - 24) సంవత్సరం 10 వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గాంధీనగర్, భగత్ సింగ్ నగర్ జిల్లా పరిష త్ పాఠశాలతో పాటు బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల, ప్రగతి హై స్కూల్‌లలో చదివిన ఎనిమిది మంది విద్యా ర్థులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి నగదు పారితోషకాలతో పాటు బహుమతులను ప్రధా నం చేశారు. గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వెంకటరాములు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా తల్లిదం డ్రులు ప్రోత్సహించాలని సూచించారు. కష్టపడి చదివి కంటే ఇష్టపడి చదివితే భవిష్యత్తులో సత్ఫలితాలు సాధి స్తారని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయురాళ్లు కల్పనా రెడ్డి, అనురాధ, ప్రముఖ సంఘ సేవకురాలు ఉమెన్స్ వరల్డ్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు బి.ఇందిర, శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మోతే రాజేశ్వర్, సూర్యనారాయణ, భాషయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, రవితేజ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



మహనీయుల అడుగుజాడల్లో నడవాలి



- సౌత్ ఫిలింఫేర్ అవార్డు గ్రహీత రూపలక్ష్మి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడిచినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారము అవుతామని ప్రఖ్యాతిగాంచిన సౌత్ ఫిలింఫేర్ అవార్డు గ్రహీత బలగం సినిమా నటి రూపలక్ష్మి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి, గాంధీనగర్‌లోని ఠాగూర్ హై స్కూల్‌లో నిర్వహించిన 78 స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే కష్టపడి చదవాలని అప్పుడే భవిష్యత్తులో రాణిస్తారని సూచించారు. పట్టుదల క్రమశిక్షణ ఉంటే ఏ రంగంలోనైనా ఎదుగుతారని ఆకాంక్షించారు. అనంతరం జేఎన్‌టీయూ విభాగంలో డాక్టర్ ఇంద్ర రాణి,సేవా ట్రస్ట్ సంస్థ ప్రతినిధులు గుణవతి,న్యూస్ నైన్ అధినేత నోముri భూపతి గౌడ్ లు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు సాయికుమార్, అకాడమిక్ డైరెక్టర్లు బండారు నేహా, బండారు పూజ,స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఇన్‌చార్జి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాతో జెస్సిక

నవతెలంగాణ-దుండిగల్

78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతల్ పద్మ నగర్‌లోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో ముువ్వన్నెల జెండాను ఆవిష్కరిస్తూ దేశభక్తిని చాటుతున్న జెస్సిక.



మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం
తహసీల్దార్ రవీందర్ దత్తు

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

స్వాతంత్ర్య సంగ్రామంలో మహనీయుల వీరోచిత పోరాటం చిరస్మరణీయమని, వారి త్యాగాలు వెల కట్టలేనివి అని తహసీల్దార్ రవీందర్ దత్తు అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నిజాముద్దీన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





వనస్థలిపురం లేబర్ అడ్డా పెద్దా కమిటీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య, అడ్డా అధ్యక్షులు ఈత రాజు అంజయ్య, కార్యదర్శి చుక్క రాములు, ఉపాధ్యక్షులు అంజయ్య గౌడ్, కోశాధికారి యాదగిరి, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, పరశురాములు, రామస్వామి, శీను నాయక్, మల్లేష్, రమేష్, యాదగిరి, ఆంధ్ర శీను, ముత్యాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ- వనస్థలిపురం

రెప రెపలాడిన మువ్వన్నెల జెండా..



నవతెలంగాణ - సిటీబ్యూరో

గ్లేని గల్ఫ్ అవేర్ హాస్పిటల్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన సీఈఓ డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు..

నవతెలంగాణ - చంపాపేట్



సరస్వతి నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ రాంరెడ్డి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



గడ్డిఅన్నారం ట్రేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లలితా నగర్ కాలనీలో నిర్వహించిన 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ట్రేడ్ అసోసియేషన్ సభ్యులు మల్‌రెడ్డి రాంరెడ్డి ని శాలువా కప్పి, పూల దండతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్దుల వెంకటేష్ యాదవ్, సత్యనారాయణ, బద్దుల వేణు యాదవ్, బాబు గౌడ్, బండ సురేందర్ రెడ్డి, చందర్, మూర్తి, గడ్డి అన్నారం ట్రేడ్ అసోసియేషన్ సభ్యులు శ్రీను, విజయ్, లలిత్, చిన్నా, గణేష్‌బీ యువజన నాయకులు వెంకట్ రామ్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి, అరుణ్, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణపురం డివిజన్‌లోని టెలిఫోన్ కాలనీ, సౌభాగ్యపురం కాలనీ, ఎన్టీఆర్ నగర్, రామకృష్ణ పురం స్కై స్పెషల్ స్కూల్‌ల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి జెండా ఎగురవేశారు. వారి వెంట రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్, బండి మధుసూదన్ రావు ,తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, రాజు నాయక్,జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, అక్బర్ కల్యాణ్ యాదవ్, భూపాల్ రెడ్డి, లింగస్వామి గౌడ్, దుబ్బాక శేఖర్, పగడాల ఎల్లయ్య, ఆలేటి కిరణ్, నబీ,డక్కరి నాయక్,శ్రీశైలం, శ్రీధర్, శ్రవణ్,ప్రేమ్ నాయక్,రఫీ, శఫీ,పషా, పట్టెల్,సలీం, అక్రమ్, జాంగిర్, నాను, శ్రీకాంత్ రెడ్డి, నాగేష్,విప్లవ రెడ్డి, సన్నీ, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్, డాక్టర్ తిప్పర్తి యాదయ్య హయత్ నగర్ సర్కిల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ డిప్యూటీ కమిషనర్ సుజాత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. రమేష్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.డబ్లు.యం, కే లావణ్య, వెంకటేష్, నీలిమ, వెటర్నరీ అధికారి యాదగిరి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ దినేష్ సింగ్, సూపర్ డెంట్, సి.హెచ్ శ్రీనివాస్, ఎం మహేందర్, ఎం విక్రమ్, అసిస్టెంట్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ అధికారి జగన్నాథం పాల్గొన్నారు.

నవతెలంగాణ - కొత్తపేట్



కొత్తపేట్‌లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 19వ డివిజన్ గాయిత్రీ నగర్ కాలనీలో ఉన్న భవన నిర్మాణ కార్మిక (తాపీ) సంఘం సీఐటీయూ అనుబంధ సంఘం అధ్యక్షులు శ్యాం ,ఉపాధ్యక్షులు చిన్నబాయి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రాము, సహాయ కార్యదర్శి సీతా రామరాజు, సభ్యులు నరసింహ, నవీన్, శివరాం, సామెల్, జగన్, వీరబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - చంపాపేట్



సైదాబాద్ డివిజన్ పరిధిలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్వాభిమాన్ పరిష్యత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ సుభాష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్వాభిమాన్ రాష్ట్ర కన్వీనర్ వినయ్ కిషోర్ యాదవ్, బీజేపీ నాయకులు కృష్ణ యాదవ్, సహదేవ్ యాదవ్, వీరేందర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కోట్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద అంబర్ పెట్



భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పురపాలక సంఘ కార్యాలయం పెద్ద అంబర్‌పేట్ నందు చైర్ పర్సన్ చెవుల స్వప్న అధ్యక్షతన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి , వార్డు కౌన్సిలర్లు మోతె మనెమ్మ , బొర్ర అనురాధ , పసుల రాజేందర్ , దండెం కృష్ణా రెడ్డి , పండుగుల జయశ్రీ , జోర్క గీత , సిద్దెంకి కృష్ణా రెడ్డి , కందాడ అనుపమ , కో-ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీమ్ , మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, మేనేజర్ కిరణ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





నవతెలంగాణ- సిటీబ్యూరో

ఎలైట్ పారా మెడికల్ కాలేజీలో జాతీయ జెండా ఆవిష్కరించిన కళాశాల చైర్మెన్ జాంగిర్ పాషా, సిబ్బంది తదితరులు...

నవతెలంగాణ- బడంగ్‌పేట్



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ జి.రఘు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్



యాకూత్‌పూర నియోజకవర్గ పరిధిలోని దారుసిఫా వద్ద ఆబిద్ అలీ ఖాన్ ఐ ఆస్పత్రి ఎదురుగా సెంట్రల్ పీస్ వెల్ఫేర్ కార్యాలయం వద్ద పీస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ స్నేహమేహర, సెంట్రల్ పీస్ అండ్ వెల్ ఫర్ కమిటీ సభ్యులు, ఆల్ జూన్ ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ ఖాజా ఘుజవుద్దీన్ అడిషనల్ డీసీసీ జహంగీర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



పెద్ద అంబర్‌పేట్ సత్యం టెక్నో స్కూల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన స్కూల్ చైర్మెన్ సత్యం, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ అరవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు...

నవతెలంగాణ-సిటీబ్యూరో



జె ఎస్ హాస్పిటల్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన హాస్పిటల్ ఎండి శ్రీనివాస్ నాయక్, చింతల రవికుమార్, హాస్పటల్ సిబ్బంది తదితరులు ..

నవతెలంగాణ-హయత్ నగర్



హయత్‌నగర్‌లోని కోర్ట్ ఆవరణలో జాతీయ జండాను జూనియర్ సివిల్ జడ్జి,14వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు సంకేత్ మిశ్రా, సంపత్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భిక్షపతి, ఉపాధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, నగేష్, ఈశ్వర్, సరిత, సతీష్, యాదయ్య, సాయి కృష్ణ, నాగిరెడ్డి, జయ సుధ, రాజేశ్వర్, మహేందర్ రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం



వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి, కొల్లం శీను, ఆర్మీ వెంకన్న, యూత్ అనిల్, అనిల్, జస్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీరాం కాలనీ జై భీమ్ పొదుపు సంఘం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ నాయకురాలు జీ. సంధ్య, జై భీమ్ పొదుపు సంఘం అధ్యక్షులు అర్. యాదగిరి, సల్ల భద్రమ్మ, యువ నాయకులు యంజాల అర్జున్, టి.బాలరాజు, ఏ.రేణుక, డి.శ్రీనివాస్, కరుణ, సత్యమ్మ రాధ, సరిత, అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, లక్ష్మి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనం వార్డ్ ఆఫీస్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంజనీయర్ ఆర్. హేము నాయక్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడ్డి, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - సిటీబ్యూరో





ఓజోన్ హాస్పిటల్‌లో జెండా ఆవిష్కరించిన సీఈఓ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సుశాంత్, డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, రాఘవ ఆదిత్య డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్



జల్‌పల్లి మున్సిపాలిటీ షాహీన్ నగర్‌లోని సైఫ్ కాలనీలో యూత్ హ్యూమానిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు మహమ్మద్ బర్కత్ అలీ ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బీజేపీ పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్, జల్ పల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు కపిల్ గౌడ్, కార్పొరేటర్లు శ్రీధర్ గౌడ్, గొరిగే మల్లేష్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, సంతోష్, మురళి, సుమిత్, షేర్ సింగ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హయత్ నగర్



400ఫీట్ల పొడవు కలిగిన జాతీయ జెండాను మన్సూరాబాద్‌లో ఉన్న శ్రీ సిద్ధి వినాయక పాఠశాల ఆధ్వర్యంలో ఎల్బీనగర్ జోన్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అరుణ సురేందర్ యాదవ్, స్కూల్ చైర్మెన్ అభిషేక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ -నాగోల్



నాగోల్ బండ్లగూడలోని వాస్తల్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరషన్ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, బిజ్జల నవీన్ గోరంట్ల నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- మలక్‌పేట్



ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, వీధుల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఎగురవేశారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



కొత్తపేట్‌లోని మహాత్మా గాంధీ లా కళాశాలలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను మహాత్మా గాంధీ లా కళాశాల సెక్రెటరీ గంగుల గోవర్ధన్ రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ సత్యం, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - హయత్‌నగర్



కాకతీయ పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జి.పరిమళ జాతీయ జెండాను ఎగరవేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటం, దాని గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని హైలైట్ చేస్తూ పాటలు, నృత్యాలతో కూడిన శక్తివంతమైన సాంస్కృతిక కార్యక్రమాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. పరీక్షల్లో వచ్చిన టాపర్లకు డైరెక్టర్లు రవిప్రసాద్, రాధ సర్టిఫికెట్లు అందజేశారు.

నవతెలంగాణ - హయత్ నగర్



78వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా రాచకొండ సైబర్ క్రైమ్ ఇన్స్ పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కాశీ విశ్వనాథ్‌కు విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రూ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిల చేతుల మీదుగా అవార్డు అందజేశారు. గతంలో మీర్ పేట ఇన్స్ పెక్టర్‌గా.. ప్రస్తుతం సైబర్ క్రైమ్ 2007 బ్యాచ్ ఇన్స్‌పెక్టర్‌గా కాశీ విశ్వనాథ్ విధులు నిర్వహిస్తున్నారు. అనంతరం తన ప్రతిభను గుర్తించిన ఉన్నతాధికారులకు కాశీ విశ్వనాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, సాకార బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవార్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, ఏనుగు రాంరెడ్డి, రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్, తోట అరవింద్ రెడ్డి, నర్సింగ్, సురేష్, వెంకటేష్, కొండల్, శ్రీశైలం, మనీష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్



రంగారెడ్డి ఎల్బీనగర్ కోర్టులో త్రివర్ణ పతాక రెపరెపలు..



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎల్బీనగర్ కోర్టులో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో కోర్టుకి ముందు భాగంలో రంగారెడ్డి కోర్టు జిల్లా న్యాయమూర్తి శశిధర్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి అందరిని ఉత్సాహపరిచారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఫోటోలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, అధ్యక్షులు వై. కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ గుల గారి, కార్యవర్గ సభ్యులు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సికింద్రాబాద్ కోర్టులో జెండావిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ కోర్టులో జెండావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ ఫోటోకు పూజా కార్యక్రమం నిర్వహించి ఆ తర్వాత ఫస్ట్ అడిషనల్ చీఫ్ జడ్జ్ ఏ. వీరయ్య జెండా ఏగురవేశారు. కార్యక్రమం ఎంతో ఆసక్తిగా జరిగింది. న్యాయమూర్తులు ష్రౌకత్ జహాన్ సిద్ధికి, జి.హిమబిందు, 11 జూనియర్ సివిల్ జడ్జితో పాటు మిగతా న్యాయమూర్తులు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది. పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



- సెలవు రోజు కావడంతో బయటకు వచ్చిన నగర ప్రజలు
- వర్షంలో చిక్కుకుని ఇబ్బందులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో గురువారం వాన దంచికొట్టింది. అమీర్‌పేట, ఖైరతాబాద్, పంజాగుట్ట, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, ఆల్వాల్, శేరిలింగంపల్లి, మియాపూర్, పటాన్‌చెరు, సనత్ నగర్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, దోమలగూడ, జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి, షాపూర్ నగర్, జీడీమెట్ల, ఆల్విన్ కాలనీ, నిజాంపేట, బాచుపల్లి, ప్రగతి నగర్, ఖైరతాబాద్, నాంపల్లి, కోఠి, తిరుమలగిరి, ప్యాట్నీ, బేగంపేట, చిలకలగూడ, మేడ్చల్, దుండిగల్, గండిమైసమ్మ, మలక్ పేట, చైతన్యపురి, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర





ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. చాలా ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచి, వాహనదారులు ఇబ్బంది పడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెలవు రోజు కావడంతో సాయంకాలం చాలామంది నగరవాసులు బయటకు వచ్చారు. ఈ సమయంలో వర్షం కురవడంతో ఇబ్బందులు పడ్డారు.

భారీ వర్షం కారణంగా ఆయా ప్రాంతాల్లో రహదారులన్నీ జలమయమయ్యాయి. జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. మ్యాన్ హెూల్స్ దగ్గర నీళ్ల వెళ్లేందుకు అడ్డంకులు తొలగిస్తున్నారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని నగర ప్రజలకు జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరించారు.



'స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానేతలు జీవితాలను అంకితం చేశారు'

- రామంతాపూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

నవతెలంగాణ- ఉప్పల్

ఓల్డ్ రామంతాపూర్‌లో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం వల్ల బాబురావు నేతృత్వంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ గంథం జోత్స నాగేశ్వర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ భారత జాతి స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానేతలు వారి జీవితాలను అంకితం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్య వచ్చిందని గుర్తు చేశారు. బానిస సంకెళ్లు తెంచుకున్న రోజు, స్వేచ్ఛావాయువులు పంచిన రోజన్నారు. అధికారం, పదవులు శాస్వతం కాదని, అవి వస్తుంటాయి పోతుంటాయని, అవి ముఖ్యం కాదన్నారు. మంచితనం, అంకితభావంతో సేవలందిచడమే ముఖ్యమని, ఓల్డ్ రామంతాపూర్‌లో ఏమైన సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అందరిని ఆకట్టుకున్నారు. మహనీయుల వేషధారణలో అలరించారు.

అవిస్ ఆస్పత్రిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

అవిస్ ఆస్పత్రి ప్రాంగణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్.రాజ వి కొప్పుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమర యోధులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఆస్పత్రి సిబ్బంది, రోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. "స్వాతంత్ర్య స్పూర్తిని మన హృదయాల్లో ప్రతిష్ఠించుకొని ముందుకు సాగుదాం" అని డాక్టర్ రాజ వి కొప్పుల పిలుపునిచ్చారు. వేడుకల సందర్భంగా ఆస్పత్రి సిబ్బందిని , రోగులను స్పూర్తివంతమైన కార్యకలాపాల ద్వారా గౌరవించారు.







నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

సీపీఐ కార్యాలయంలో జెండావిష్కరణ

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ శ్రీశ్రీ నగర్‌లో సీపీఐ పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి కృష్ణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకల్లో పాల్గొని పలువురికి స్థానిక ప్రజలకు సీట్లు పంచారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పార్టీ నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి సమసమాజ నిర్మాణానికై ప్రతి ఒక్కరు పాటు పడాలని నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మనోచారి, కృష్ణ చారి, బాలయ్య, రాజు గౌడ్, షణ్ముఖరావు, ఉమాదేవి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర్య ఫలాలు దేశంలో ప్రతి ఒక్కరికీ అందాలి



● సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

స్వతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు గడుస్తున్నా వాటి ఫలాలు మాత్రం సామాన్యులకు అందడం లేదని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్ లోడింగ్ హమాలి యూనియన్ అడ్డ దగ్గర జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ , జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న హమాలీ అడ్డ దగ్గర ఐలా కమిషనర్ నజీర్ , గాజులరామారం చౌరస్తా ఆటో స్టాండ్ దగ్గర జీడిమెట్ల ట్రాఫిక్ ఏఎస్ఐ కిష్టయ్య, సేంట్రింగ్ కార్మికుల అడ్డా, షాపూర్ నగర్ మార్కెట్ ఆటో స్టాండ్, షాపూర్ నగర్ రైతు బజార్ ముందు, సీఐటీయూ కార్యాలయం దగ్గర సీఐటీయూ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశానికి స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటి 78వ సంవత్సరంలోకి వచ్చిన దేశంలో ప్రజల మధ్య అసమానతలు రోజురోజుకు పెరుగుతున్నాయని స్వతంత్ర్యం సిద్ధించిన రోజు దేశంలో ఉన్నటువంటి ప్రజలందరికీ విద్య, వైద్యం, ఉద్యోగం కల్పించాలన్నారు. దేశంలో 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఎలాంటి చట్టాలు అమలుకాకుండా అడ్డాలను నమ్ముకుని బతుకుతున్నారని తెలిపారు. వాళ్ళకి ఎలాంటి సంక్షేమ పథకాలు గాని, కార్మిక చట్టాలు గాని, అమలు కావడం లేదని వీళ్ళ జీవితాలు మరీ దుర్భరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో లౌకిక ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవాలని, ఉగ్రవాదాన్ని మతోన్మాదాన్ని దేశం నుంచి పారద్రోలి దేశ స్వతంత్ర్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు కే. బీరప్ప, ఈ.దేవదానం, కే.శీను, కరుణాకర్, భాష, ఖలీల్, బాబురావు, రాజ్ కుమార్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్ జ్ఞాన్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

వెంకటేశ్వర నగర్, సత్ జ్ఞాన్ హై స్కూల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలని గురు వారం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీమతి స్రవంతి, శ్రీమతి కృష్ణవేణి పాల్గొన్నారు. అనంతరం వాటవరు తల్లిదండ్రుల ఉద్దేశించి స్రవంతి మాట్లాడుతూ... సత్ జ్ఞాన్ హై స్కూల్ గత మూడు దశాబ్దాలుగా కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో చాలామంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే దేశభక్తి , పెద్దల పట్ల గౌరవం పెంపొందించుకొని భవిష్యత్తులో అన్ని రంగాల్లో సత్ జ్ఞాన్ విద్యార్థులే ముందుండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్స్, నృత్యాలు విచ్చేసిన పలువురిని విశేషంగా ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బాలానగర్

భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్, ఫతేనగర్ డివిజన్‌లోని పలు కాలనీలలో డివిజన్ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంటులు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలల్లో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించడం కోసం ఎందరో స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. అనేక మంది జైలు జీవితం గడిపారన్నారు. బ్రిటిష్ పాలకులు చిత్ర హింసలను భరిస్తూ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల అందరికీ మనం కృతజ్ఞతతో ఉండాలని గుర్తు చేశారు. మన హృదయాన్ని కదిలించే స్వాతంత్ర పోరాట సంఘటనలను భావితరాలకు అందించేందుకు వేడుకలను వినియోగించుకోవాలన్నారు. ఎందరో త్యాగధనుల ఫలితం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని, యువత దేశ సేవల్లో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మైయినోద్దీన్, కృష్ణ రాజ్ పుత్, మధు గౌడ్, కుక్కల రమేష్ ముదిరాజ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, ఫతేనగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సూరారం " దీక్ష పాఠశాల" లో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ పి శివయ్య జెండా ఎగురవేశారు. పతాకావిష్కరణ అనంతరం చిన్నారులు దేశభక్తి ఉట్టిపడేలా విభిన్న సంస్కృతిక కళలను ఆయా సన్నివేశాలలో అభినయాన్ని ప్రదర్శించి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి నిండుదనం తీసుకొచ్చిన చిన్నారులను పాఠశాల ఛైర్మన్ శివయ్య అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ శివయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థి దశలోనే భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్వతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి... స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ఛైర్మన్ శివయ్య సతీమణి తులసి, డైరెక్టర్ జగదాదిత్య, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వీరేశం, ఉపాధ్యాయుల బృందం , విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ వాల్మీకి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాంబాబు మాట్లాడుతూ వాల్మీకి నగర్ బస్తీ అభివృద్ధికి అసోసియేషన్ అన్ని విధాలా సహకరించి అభివృద్ధి చేసుకుంటామన్నారు. పాఠశాల విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

నవతెలంగాణ-బాలానగర్



భారతావనిలో దేశ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బాలానగర్ డివిజన్(120) ఫిరోజ్ గూడ, అరుంధతి అపార్ట్మెంట్ వాసులు గురువారం ఏర్పాటు చేసిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బందీగా బాలనర్సిహ, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల నరేందర్, డివిజన్ ఉపాధ్యక్షుడు మాధారి శ్రీను, బాలరాజు ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజనంద్ శేఖర్, డివిజన్ ఓబీసీ మాజీ ఛైర్మన్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బాలానగర్



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ సుమిత్ర నగర్‌లో, 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎం రవి కుమార్ యాదవ్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు,జిల్లా కార్యదర్శి స్రవంతి , డివిజన్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఇన్‌చార్జి సీహెచ్ రవీందర్ రావు హాజరయ్యారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com



78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలలో, బస్తీలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, కె.యం.ప్రతాప్. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ బస్తీల, కాలనీల సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

'సీఎం.అకాడమీ'లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం 'సీఎం. అకాడమీ" పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గాయత్రి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. జాతీయ పతాకా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు స్వతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను చాటేలా సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. ఉన్నత పౌరులుగా ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ ఫోరమ్ మాల్ రాజీవ్ సర్కిల్ నందు, రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాని ఎగరవేశారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కూకట్ పల్లి రామ్ దేవ్ రావ్ హాస్పిటల్ ప్రాంగణం లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విక్రమ్ దేవ్ రావ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విక్రమ్ దేవ్ రావ్ మాట్లాడుతూ మన దేశానికి స్వతంత్రం వచ్చి 78 సం లు పూర్తి అయిన సందర్భం గా మన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్,లాంటి మరెందరో గొప్ప మహానుభావుల అడుగు జాడల్లో మనం నడవాలి అని కోరారు. వారు చేసిన త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ వారు చూపిన బాటలో పయనించాలన్నారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

స్వతంత్ర్యం కోసం మహనీయులు చేసిన పోరాటాలు, త్యాగం మరువలేనిదని 131 కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.యం గౌరీష్ అన్నారు.78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వెంకటేశ్వర నగర్ లో ముఖ్య అతిథిగా గౌరీష్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా గౌరీష్ మాట్లాడుతూ.. అహింసామార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు గాంధీ మహాత్ముడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల విద్యా అభ్యున్నతికి కృషి చేసిన ఘనత సావిత్రిబాయి పూలేదని కొనియాడారు. వివేకానంద బోధనలు భావితరాలకు మార్గదర్శకమన్నారు. వారి సేవలను ఎప్పటికప్పుడు స్మరించుకుంటూ భవిష్యత్ తరాలకు అందించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, అంబేద్కర్ నగర్‌లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఎగ్జామ్ ప్యాడ్స్ తదితర విద్యా సామాగ్రిని గౌరీష్ , జీడిమెట్ల సీఐ జి.మల్లేశం కాలనీ పెద్దల చేతుల మీదుగా అందజేశారు.



సుభాష్ నగర్ 130 డివిజన్ , సుభాష్ నగర్‌లోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో 78వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ. శ్రీనివాస గౌడ్ జాతీయ జెండా ఎగరవేశారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం విద్యార్థులు నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను చాటే సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల్లోని దాగివున్న ప్రతిభను వెలికితీస్తున్న ఉపాధ్యాయుల బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ ఆటో స్టాండ్, హనుమాన్ టెంపుల్, ఎస్‌సీ కాలనీ, అంబేద్కర్ వద్ద త్రివర్ణ పతాకం ఎగరవేశారు .

నవతెలంగాణ-దుండిగల్



78 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని, వివేకానంద్ నగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లో గల ఎన్‌టీఆర్ పార్క్ లో ఆల్విన్ మాజీ ఉద్యోగులసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అధ్యక్షుడు జె.మల్లికార్జున్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నవతెలంగాణ-దుండిగల్



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో జాతీయ జెండాలను ఆవిష్కరించిన స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి...

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



స్వతంత్ర దినోత్సవ సందర్భంగా...గండి మైసమ్మ అడ్డాలో సీఐటీయూ నాయకులు కురుమయ్య ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నవతెలంగాణ-దుండిగల్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

సత్యగౌడ్‌కు అరుదైన గుర్తింపు



నవతెలంగాన-సిటీబ్యూరో

పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి ఇంటిగ్రేటెడ్ వెలెనెస్ సెంటర్ ఇన్‌చార్జి, మీడియా ఇన్‌ఛార్జి అనుగంటి సత్యాగౌడ్‌కి అరుదైన గుర్తింపు దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. నిమ్స్ ఆస్పత్రి స్వయం ప్రతిపత్తి గల సంస్థ. కానీ ఇక్కడి సేవలను గుర్తించారు. పలుమార్లు ఆస్పత్రిని సందర్శించిన ఆయన ఇక్కడ అందుతున్న సేవలకు సంతృప్తి చెందారు. దీంతో గతంలో ఎప్పుడూ లేని విధంగా కలెక్టర్ తొలిసారిగా పురస్కారాన్ని కేంద్రం ఇన్‌చార్జికి అందించేలా ఏర్పాట్లు చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ప్రశంస పత్రాన్ని అందచేశారు.

పాఠశాల విద్యాశాఖ స్టాల్స్ ప్రారంభం



నవతెలంగాన-సిటీబ్యూరో

స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాఠశాల విద్యాశాఖ స్టాల్ ను ఎమ్మెల్సీ పట్నం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారితో కలిసి ప్రారంభించారు. ఇందులో ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందజేసే ఎన్టైటిల్మెంట్స్ ను ప్రదర్శించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందజేయడం కొరకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎస్ కార్యక్రమానికి సంబంధించిన గత సంవత్సరపు బెస్ట్ ప్రాక్టీసెస్ క్రోడీకరించి విద్యాశాఖ తయారు చేసిన పుస్తకాన్ని ఆన్లైన్ సాఫ్ట్ కాపీని ఆవిష్కరించారు.

ఎఫ్‌టీసీసీఐలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాన-సిటీబ్యూరో

శతాబ్దా కాలంగా వాణిజ్య పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తున్న ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణా ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రెడ్ హిల్స్‌లోని ఎఫ్ టిసీసీఐ భవనంలో 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఎఫ్ టి సీసీఐ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ సింఘాల్, సభ్యులు గత అధ్యక్షుల సమక్షంలో భారత జెండాను ఎగురవేశారు. సురేష్ సింఘాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడానికి మన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు మరువరాదని నొక్కిచెప్పారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ఎఫ్ టిసీసీఐ సభ్యులు వారి వంతు సమైక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలు మన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన అపారమైన త్యాగాలను గుర్తు చేస్తుంది అన్నారు. భారత్‌ను ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి తగిన కృషి చేయడం ద్వారా వారి వారసత్వాన్ని మనం కొనసాగించాలని, ఈ లక్ష్యాన్ని సాధించడానికి, మన దేశాన్ని అభివృద్ధిలో కొత్త శిఖరాలకు తీసుకువెళ్లేందుకు సభ్యులందరూ చేయి చేయి కలిపి అవిశ్రాంతంగా పని చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎఫ్ టీసీసీఐ తక్షణ మాజీ అధ్యక్షుడు మీలా జయదేవ్, మాజీ అధ్యక్షులు హరీష్ చంద్ర, రవీంద్ర మోడీ, అనిల్ రెడ్డి, ఎస్ రాజీవ్, రూపేష్ అగర్వాల్, ఎఫ్‌టీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ కెకె మహేశ్వరీ, మేనేజింగ్ కమిటీ సభ్యులు సుభాష్ చంద్ర అగర్వాల్, పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ అజయ్ అగర్వాల్, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మ భవన సముదాయం ప్రారంభం

నవతెలంగాన-సిటీబ్యూరో

కేత్లాపుర్ కూకట్ పల్లిలో ధర్మశాల భవన సముదాయమును హై కోర్ట్ చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే ప్రారంభించారు. మేడ్చల్ జిల్లాకు సంబంధించి కూకట్ పల్లి, బాలానగర్, రంగారెడ్డి జిల్లాకు సంబంధించి శేరిలింగంపల్లి సివిల్, ఫ్యామిలీ, క్రిమినల్ ధర్మశాల భవన సముదాయము ఈ - సేవతో కూడిన ఆధునిక సదుపాయాలతో నిర్మించబడింది.

ఇప్పటి వరకు విచారణ జరగని కేసుల సంఖ్యా 42,000 పైచిలుకు ఉన్నందున వాటిని పరిష్కరించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమును ఉపయోగించుకుంటూ పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని పక్షపాతంలేని పారదర్శకంగా న్యాయమైన, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా న్యాయబద్ధమైన తీర్పులు ఇవ్వాలని కోరారు. నూతనంగా నిర్మించిన కోర్టును తమ సొంత ఇంటిలా భావిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. న్యాయం అనేది సులభంగా ప్రజలందరికి చేరువలోకి రావాలని కోరారు.

పాత కేసులు మొదలుకొని రోజువారీ కేసులను డిజిటలైజెషన్ చేసి భద్రపరచాలి అని అన్నారు. కోర్టు ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించడానికి మనమందరం కృషి చెయ్యాలని హై కోర్ట్ చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే కోరారు.



ఈ కార్యక్రమంలో జస్టిస్ లక్ష్మణ్ , జస్టిస్ విజయ సేన్ రెడ్డి, జస్టిస్ శ్యామ్ ఖోస్ , జస్టిస్ అభినందన కుమార్ శావిలి, జస్టిస్ వినోద్ కుమార్ , జస్టిస్ బాల భాస్కర్, జస్టిస్ శశిధర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మొహంతి , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజమే లక్ష్యంగా పని చేయాలి

నవతెలంగాన-సిటీబ్యూరో

అత్యంత భయంకర అంటు వ్యాధైన క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించి క్షయ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర క్షయ నియంత్రణాధికారి, రాష్ట్ర క్షయ శిక్షణాకేంద్రం డైరెక్టర్ డాక్టర్. ఏ రాజేశం పిలుపు నిచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర క్షయ శిక్షణాకేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతు క్షేత్ర స్థాయిలో క్షయవ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తు ఈ వ్యాధి వల్ల సంభవించే అనర్థాలను ప్రజలకు వివరించాలని సూచించారు. క్షయ అనుమానితులను గుర్తిస్తు వారికి అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను చేసి అవసరమైన మేరకు చికిత్సలు అందచేయాలని కోరారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసే సమయంలో ల్యాబ్ సిబ్బంది సరైన జాగ్రత్తలు పాటిస్తు నాణ్యతకు పెద్ద పీట వేయాలని సూచించారు. ఎపిడమాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతు క్షయ నిర్మూలనలో లాబ్ సిబ్బంది సేవలకు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకై సిబ్బందితో పాటు ప్రతి ఒక్కరు మరింత ఉత్సాహంగా అడుగులు వేస్తు క్షయరహిత సమాజానికి సహకరించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్, రవికుమార్ సంతోజు, ప్రవీన్, లక్ష్మీనారాయణ, ఫారుక్, ప్రకాశ్ రెడ్డి, లతీఫ్, రమేష్, సుగుణాకర్, బాలకుమార్, నవనీత్, అన్నపూర్ణ, మహబుబ్అలీ, ఖాధర్, యాసీన్, హరిక, రాధిక యస్.సుధాకర్, ఏ.సుధాకర్, రవి, ప్రదీప్, పాల్గోన్నారు.

'ఘనంగా పంద్రాగస్టు' వేడుకలు

- **వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్, గాజులరామారం మున్సిపల్ కార్యాలయాలలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ అహింసవాది, జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని నిర్మించడం వైపుగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది పనిచేసి వారి ఆశయ సాధనకై కృషిచేయాలన్నారు. అనంతరం విధి నిర్వహణలో అకుంఠిత దీక్షతో ఉత్తమ ఉద్యోగులుగా సేవలు అందించిన పలువురు మున్సిపల్ సిబ్బందిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు మల్లారెడ్డి, నర్సింహా, ఇంజనీరింగ్



విభాగము అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం బండ్లగూడ ఆర్టీఏ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఎంవీఐ పర్వీందర్ రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బంది స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఘనంగా జాతీయ జెండా పండుగ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

78 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గాజులరామారం డివిజన్,ఉమాదేవినగర్ ప్రాంతంలో స్థానిక సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు పి.సమ్మయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి కే.కరుణాకర్ రాజు, సభ్యులు పి.రాములు గౌడ్, అశోక్ చారి,బాజారావు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి,గాంధీనగర్ లో మేడ్చల్ జిల్లా మైనార్టీ సంఘం కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ నాయకులు ఎండి.నిజాముద్దీన్ టీం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జుబేర్ సలావుద్దీన్ ఎండి.అజిముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



కష్టపడి చదివితే కలలు సాకారం



● హాస్యబ్రహ్మ,ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ శంకర్ నారాయణ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుంచి కష్టపడి చదివితే భవిష్యత్తులో కలలు సాకారం అవుతాయని ప్రముఖ హాస్యబ్రహ్మ,సీనియర్ జర్నలిస్టు శంకర్ నారాయణ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం జగద్గిరిగుట్ట డివిజన్,మగ్దూమ్ నగర్ లోని చైతన్య విద్యా నికేతన్ హై స్కూల్ లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు ముఖ్య ప్రముఖ రచయిత విశ్వేశ్వర రావు,ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు,చైతన్య విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ శివరాత్రి యాదగిరి లు హాజరై పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు తల్లి దండ్రులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమం యస్.ఓ.సి.హెచ్.(సోచ్)సంస్థ అంధులు పాడిన పాటలను విద్యార్థులను, తల్లిదండ్రులను చూపరులను ఎంతో ఆకర్షించినాయి. కండ్లు లేకుండా పాటలు పాడి అందరి హృదయాలు ద్రవింపజేశాయి. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శివరాత్రి సాయి తేజ, డైరెక్టర్స్ శివరాత్రి మంగా దేవి, డాక్టర్ శివరాత్రి శృతి విద్య, శివరాత్రి నిఖిల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హాస్య బ్రహ్మ ప్రముఖ జర్నలిస్టు శంకర్ నారాయణ రాసిన "భరత సీమ శతకం పుస్తక ఆవిష్కరణ" శివరాత్రి యాదగిరి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

వాడ వాడాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్లో జెండా అవిష్కరించారు. అనంతరం కె.పి.హెచ్.బి కాలనీ, రోడ్.నెం.1 , మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర, కె.పి.హెచ్.బి మెయిన్ రోడ్, తెలంగాణ విగ్రహం దగ్గర, 3 వ ఫేజ్ సీనియర్ సిటిజన్ బిల్డింగ్, మూసాపేట్, గుడ్ షెడ్ రోడ్ దగ్గర జెండా అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, శిరీషా బాబురావు, మందాడి శ్రీనివాస్ రావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరిగుట్ట లోని ఆర్యవైశ్య సంఘం లో గురువారం 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు,సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా మువ్వన్నెల జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను స్మరిస్తూ వారికి నివాళులర్పించారు.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



అంజయ్య నగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ కే.జగన్...

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



గుబురు గుట్ట చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్...

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ఆదర్శనగర్ కమిటీ హాల్ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సొసైటీ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య..

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పోరేటర్ రావుల శేషగిరి...

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



సుమిత్ర నగర్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన స్థానిక కమిటీ సభ్యులు..

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, కాశి నరేష్, టింకు, వెంకుల్ తదితరులు నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యార్థులకు తల్లిదండ్రులు మొదటి గురువులు..

నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్యార్థులకు తల్లిదండ్రులు మొదటి గురువులని గ్లోబల్ మెడికల్ డైరెక్టర్, చైల్డ్ - అడోలెసెంట్ డాక్టర్ భూపెందర్ కౌర్ అన్నారు. కిషన్ బాగ్ గురునానక్ హై స్కూల్ లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మువ్వెన్నెల రంగుల ధరించి ప్రదర్శించిన సంస్కృత కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతితులుగా పాల్గొన్న ఆమె గురునానక్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ఎస్‌ప్రీతం సింగ్, ఆర్గనైజ్ సెక్రెటరీ సజ్జన్ సింగ్, అతిథి ఉస్మానియ ఆసుపత్రి హెచ్ఓడీ డాక్టర్ అనిత బెల్ల లతో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు ప్రతిభను కనబరిచెల, వాటిలో రాణించేలా తీర్చిదిద్దాలన్నారు. స్కూల్ నుండి ఇంటి వచ్చిన విద్యార్థులను తల్లి దండ్రులు ఈ రోజు



ఏమి నేర్చుకున్నారో, ఉపాధ్యాయులు ఏమి నేర్పించారో చెక్ చేయాలన్నారు. తద్వారా పిల్లల్లో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. భవిసత్తులో రాణిస్తారని గుర్తు చేశారు. ప్రదర్శించిన, ప్రతిభను కనబరచిన విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

ఉర్దూఘర్‌లో పురాతన నాణాలు, కరెన్సీల ప్రదర్శన..



నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ మొఘల్ పురా ఉర్దూఘర్‌లో ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పురాతన నాణాలు, కరెన్సీల ప్రదర్శన నిర్వహించారు. వివిధ రాష్టల నుంచి ఇరువై ఐదు స్టాల్ లు ఏర్పాటు చేశారు. నాటి పురాతన నాణాలు, కరెన్సీలను ప్రదర్శించిన ఈ ప్రదర్శన ఆకట్టుకుంటుంది. ప్రజలు భారీగా తరలి వచ్చి నాణేలు, కరెన్సీల లను తిలకించారు. కొందరు తమ వద్ద ఉన్న పురాతన నాణాలు తీసుకోని వచ్చి చూపించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి ఖదీరుల్లాహ్ ఖాద్రి స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. నాటి నాణాలు, కరెన్సీలు నేటి తరానికి గుర్తుండేలా ఉంటుందన్నారు. ఈ ప్రదర్శన శుక్రవారం, శనివారం మూడు రోజుల పాటు ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం 8500212306 ను సంప్రదించవచ్చన్నారు.

ప్రజలకు సమానత్వం, ఆర్థిక, సామాజికతే నిజమైన స్వాతంత్ర్యం

నవతెలంగాణ-ధూల్‌పేట్

దేశానికి స్వాతంత్ర్యం లభించింది కానీ ప్రజలకు సమానత్వం, ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యం రావాలని, అప్పుడే నిజమైన స్వాతంత్ర్యమని ఖురాన్ తెలుగు అనువాదకులు ముహమ్మద్ అజీజుర్రహ్మాన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జమాతె ఇస్లామీ హింద్ మలక్ పేట శాఖ సైదాబాద్ ఆధ్వర్యంలో 'గెట్ టుగెదర్' నిర్వహించారు. తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ డైరెక్టర్ సలీం అహ్మద్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఏలూరు జీలాని కన్వీనర్గా వ్యవహరించారు. కుల, మతాలకతీతంగా పెద్ద సంఖ్యలో అన్ని కుల, మతాల వారు పాల్గొని పలు అంశాలపై ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా పూటకు తిండి దొరకని అభాగ్యులు ఇంకా ఉండడం విచారకరమన్నారు. ప్రజల మధ్య సహిష్ణత, సోదరభావం, సుహృద్భావ వాతావరణాన్ని



పెంపొందించడానికి అందరూ కృ షి చేయాలన్నారు. నేడు సమాజంలో వ్యభిచారం, జూదం, మద్యపానం సర్వసాధారణం అయ్యాయని, ఈ దుర్గుణాలు సమాజానికి హానికరమన్నారు. దుర్గుణాలు అలవడని సమాజాన్ని రూపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు అభిప్రాయపడ్డారు.

ఉస్మాన్ గంజ్‌లో స్వాతంత్ర్య వేడుకలు

నవతెలంగాణ-ధూల్ పేట్

ఉస్మాన్ గంజ్‌లోని బాస్ అనాథాశ్రమంలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న, తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షులు, చేగురి వెంకటరమణ, మాజీ అధ్యక్షులు దేవర రాజేశ్వర్, కే రాధాకృష్ణ, బాటికిరి రాజు, జగదీష్ నరేందర్ తదితరులు



స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలి

- జోనల్ కమిషనర్ టీ. వెంకన్న

నవతెలంగాణ-ధూల్‌పేట్

దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన స్వాతంత్ర సమర యోధుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడు ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న సూచించారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం చాంద్రాయణగుట్ట నర్కి పూల్ బాగ్ లోని జోనల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనేక ఉద్యమాలు చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన సమరయోధులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు సమన్వయ సహకారంతో విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటి



కప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చార్మినార్ జోన్ జాయింట్ కమిషనర్ శైలజ , ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, మలక్ పెట్, సంతోష్ నగర్, చాంద్రాయణ గుట్ట, ఫలక్ నుమా డిప్యూటీ కమిషనర్లు జయంత్, సురేందర్ , శ్రీనివాస్ రెడ్డి, యూ బి డి డిప్యూటీ డైరెక్టర్ అమీనా బీ , టౌన్ ప్లానింగ్ సిపి శ్యాం కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ఈఈ లు , ఏ ఎం హెచ్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా సెట్విన్ సేవల విస్తరణకు ప్రణాళిక..

నవతెలంగాణ-ధూల్ పేట్

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ సేవలను విస్తరించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని ఆ సంస్థ చైర్మెన్ ఎన్. గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పురాని హవేలీలోని సెట్విన్ ప్రధాన కార్యాలయంలో 78 వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల్ రావు తో కలిసి ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంస్థను మరింత అభివృద్ధి చేయడానికి తనవంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. త్వరలోనే జహీరాబాద్, తాండూర్, సంగారెడ్డి, వికారాబాద్ ప్రాంతాలలో సెట్విన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా సంస్థ పురోభివృద్ధికి పాల్పడడంతో సంస్థకు మంచి పేరును తీసుకురాడానికి ప్రతి ఒక్కరు అంకితభావంతో పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, మేనేజర్ ఎం.ఏ.మొయిజ్, రాధా కృష్ణ, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

రవీంద్ర నాయక్ నగర్ కాలనీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ ప్రెసిడెంట్ కృష్ణా నాయక్ జెండా ఎగురవేసిన స్వతంత్ర పోరాట యోధులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ నాయక్ నగర్ కాలనీ వాసులు రంజిత్ నాయక్, లచ్చిరాం నాయక్, గిరిధర్, గణేష్, రామ్ కుమార్, కిషన్, రాజేష్, శ్రీను, గోపి, నగేష్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫలక్‌నామాలో..

ఫలక్‌నామాలోని డాక్టర్ అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అసోసియేషన్ చీఫ్ పాట్రన్ కే.మాధవి లత పాల్గొని జెండాను ఆవిష్కరించారు. దేశభక్తులు అందరూ ఐక మత్యంతో ఉండి దేశాన్ని ధర్మాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులతో పాటు బస్తీ వాసులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.



దారుల్ షిఫాలో..

నవతెలంగాణ-ధూల్ పేట్

పాతబస్తీ దారుల్ షిఫాలో జెండా ఆవిష్కరిస్తున్న మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫైరాసత్ అలీ బాక్రి..

నవతెలంగాణ-చాంద్రాణగుట్ట గుట్ట

దూద్ బౌలీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలో సంఘం నాయకులు..



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలకుగాను గురువారం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులు మీదుగా జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరిటెండెంట్స్ కె.ఆర్.రాజ్‌కుమార్, అనురాధ, సినీయర్ అసిస్టెంట్స్ ఎం.భాస్కర్, సాజిద్‌లు ప్రశంసాపత్రం అందుకున్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్కింగ్ ఫీజు బాదుడును విరమించుకోవాలి

నవతెలంగాణ ఉప్పల్

నాగోల్ మెట్రో రైల్వే స్టేషన్ వద్ద ఉచిత పార్కింగ్ ఎత్తివేసి, చార్జీలు వసూళ్లు చేసే ఆలోచనను విరమించుకోవాలని ప్రోగ్రెసి యూత్ లీగ్ (పి.వై.ఎల్) రాష్ట్ర అధ్యక్షులు కె ఎస్ ప్రదీప్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు రవి కుమార్, కష్ణ డిమాండ్ చేశారు. గురువారం నాగోల్ మెట్రో స్టేషన్‌ను సందర్శించి పార్కింగ్ స్థలంలో ప్రయాణికుల అభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రయాణికులు మాట్లాడుతూ మెట్రో ప్రారంభం నుంచి ఉచిత పార్కింగ్ ఏర్పాటు చేసి, ఇపుడు చార్జీలు పెద్ద మొత్తంలో వసూళ్లు చేయడం ఆర్థిక భారం మోపినట్టేనని ప్రయాణికులు తెలిపారు. ఇంటి నుండి స్టేషన్ కి రావాలంటే పెట్రోల్ ఖర్చు, పార్కింగ్ చార్జీ, మళ్లీ మెట్రో రవాణా చార్జీ, మెట్రో దిగాక ఆఫీస్‌కు రవాణా చార్జీలు ఇలా నాలుగు రకాల చార్జీలు భరించాల్సి వస్తుందని, తమ శాలరీలో రవాణా చార్జీలకే ఎక్కువ పోతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలమే కదా.. మెట్రో చార్జీలు భరిస్తున్నాం కదా.. మళ్లీ పార్కింగ్ చార్జీలు ఎందుకని..? ఇలా చేస్తే ప్రత్యామ్నాయం చూసుకోవాల్సి వస్తుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. పైగా చార్జీలు వసూళ్లు చేస్తూ.. ఎవరి వాహన భద్రత వారిదే అని చెప్పడం విచిత్రం అని కొందరన్నారు. అనంతరం పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రవి కుమార్, బి. ఎస్ కష్ణ



మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం ఉచితంగా పొందిన ఎల్ అండ్ టీ సంస్థ ఇలా పార్కింగ్ ఫీజు వసూళ్లు చేయడం సరికాదన్నారు. మధ్య తరగతి, చిరు ఉద్యోగులు నెలకి రూ. వేయి నుండి 1200 వందలు పార్కింగికే వెచ్చించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే మెట్రో చార్జీలు తక్కువేం లేవన్నారు. నాగోల్ మెట్రో స్టేషన్ పార్కింగ్‌లో వేరే వాహనదారులు వాహనాలు నిలిపే ఛాన్స్ లేదని, మెట్రో ప్రయాణికులే దీనిని ఉపయోగిస్తారన్నారు.పార్కింగ్ చార్జీలు వసూళ్ల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. లేదంటే ఫీజు వసూళ్లు అమలు చేసే రోజైన ఆగస్టు 25న ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ గ్రేటర్ హైదరాబాద్ కోశాధికారి కొల్లూర్ భీమేశ్, నాయకులు శంకర్, మనోహర్, అరవింద్, పవన్ పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ఏండి. గిరి గౌడ్ గడ్డమీది



నవతెలంగాణ-నేరేడ్ మెట్

ఆకాశాన్ని తాకి ఎగిరే మువ్వన్నెల జెండా, ప్రపంచానికే భారత్ విశ్వగురువని చాటి చెబుతుందని మల్కాజిగిరి ప్రింట్ మీడియా కో అపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ గడ్డమీది గిరి అన్నారు. నేరేడ్ మెట్ ఓల్డ్ పీఎస్ చౌరస్తాలో ఉన్న అశ్విన్ మెడికల్ సెంటర్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్ సిబ్బంది ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జాతీయ జెండా పండుగను నిర్వహించారు. అశ్విన్ డయాగ్నోస్టిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ గడ్డమీది గిరి గౌడ్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల ఫలితమే మనకు స్వాతంత్రం సిద్ధించిందని తెలిపారు. అశ్విన్ మెడికల్ సెంటర్ ల్యాబ్ ఇన్చార్జి శివ గౌడ్ సిబ్బంది భరత్ గౌడ్, అరుణ్ , రామన్, సునీత, హేమ, అపర్ణ, నందిని, మన్యార్, రోహన్, భాను, రిచా, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో దేశం ముందుకెళ్లాలి

- టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్

నవతెలంగాణ-సిటీబ్యూరో



టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) గురువారం నాంపల్లిలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడులకు ముఖ్యఅతిథిగా హాజరై.. త్రీవర్ణ పతకాన్ని ఎగురవేసి.. జాతీయ గీతాన్ని అలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని, దేశమంటే మట్టి కాదోయి.. దేశమంటే మనుషులోయి అన్న నినాదాన్ని గుర్తు చేసుకుంటూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులకు, ప్రజలకు, ఉద్యోగులకు డాక్టర్ ముజీబ్ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, నరేష్ కుమార్, కేంద్ర సంఘం క్రీడా కార్యదర్శి బొలిగిద్ద శంకర్, సభ్యులు వైదిక్ శస్త్ర, శంకర్, ముఖీమ్ ఖురేషి, అబ్దుల్ రహీం, ముహమ్మద్ వహీద్, ముక్తధార్, మొహమ్మద్ ఫీరోజ్, అంజయ్య, తుంకుంట రాజు, మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నేరేడ్ మెట్



నేరేడ్ మెట్ లో హెలెన్ కెల్లర్ విద్యాసంస్థలు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైటెక్ సిటీ సంయుక్త ఆధ్వర్యంలో హెలెన్ కెల్లర్ విద్యాసంస్థల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఎన్ఎండిసి జనరల్ మేనేజర్ హాబిబుల్లఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెలన్ కెల్లర్ ఫౌండర్, చైర్మెన్ పి.ఉమర్ ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమ క్షంలో జాతీయ జెండా ను ఎగుర వేశారు.ఉమర్ ఖాన్ మా ట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాటం ద్వారానే మనం ఈ రోజు స్వేచ్ఛ స్వాతంత్ర్యం తో జీవిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు పురస్కారాన్ని హబిబులా ఖాన్ చేతులమీదుగా అందజేశారు. దేశభక్తి పాటలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను ఇచ్చారు. లయన్స్ అధ్యక్షులు జి వెంకటరావు, లయన్స్ సభ్యులు, అంజయ్య, ఆర్ముగం, గౌస్, బిక్షపతి, రాజేంద్ర, పాల్గొన్నారు.

ఘనంగా జెండా పండుగ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ లో బీజేపీ, ఓబీసీ మల్కాజిగిరి కన్వీనర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, రిటైర్ ఆర్మీ పర్సన్, బీజేపీ నాయకులలు గోపు రమణారెడ్డిలు పాల్గొన్నారు. గోపు రమణా రెడ్డి జెండాను ఆవిష్కరించారు.బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ ఆర్ కే శీను, మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ డిఎన్ వెంకటేష్, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ గౌడ్, విఠోబ, చంద్రశేఖర్ యాదవ్, నవీన్, సాయిబాబా, బీజేపీ, ఓబీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ..

నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ రెడ్డిపల్లి శ్రీకాంత్ జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతంను ఆలపించారు. కార్యాలయ సిబ్బందితో పాటు దస్తావేజులేఖరులు లక్ష్మణ్, కుమారి, చేకొండ నరేష్ బాబు, వంశీ, ఈశ్వర్, సంతోష్ జైన్, సునీల్ జైన్, ప్రశాంత్, రాకేష్ యాదవ్, రాజు ముదిరాజ్, రాజు గుప్తా, మారుతి, యూసఫ్, సునీత, దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-హైదరాబాద్ డెస్క్

తూంకుంట మున్సిపాలిటీ, శామీర్ పేట, మూఢు చింతలపల్లి మండలాల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ ఆ వద్ద , వివిధ పార్టీల కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శామీర్ పేట పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనాథ్ జెండా అవిస్కరించగా పోలీసులు గౌరవ వందనం చేశారు.



విద్యాశాఖలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



విద్యాశాఖలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గన్‌ఫ్రౌండీలోని డీఈవో కార్యాలయంలో గురువారం జరిగిన ఈ వేడుకలకు కార్యాలయ ఈడీ బి.శ్రీనివాస్ రెడ్డి.. టీఎన్జీవోస్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంట్ యూనిట్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ కార్యదర్శి ఎం.భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ డేవిడ్, కోశాధికారి ఎస్‌డీ ప్రేమ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ముక్తాధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫిరోజ్ అహ్మద్, ఈసీ సభ్యులు ముజాహిద్ అలీ, ప్రియాదేవ్ ఠాకూర్ వారి కార్యవర్గం సమక్షంలో మువ్వెన్నల జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో చారి, రమేష్, సూర్య, లావణ్య, అరుణజ్యోతి, రజిత, కనీజ్ ఫాతీమా, కె.పి.అనురాధ, జి.రాజ్‌కుమార్, సయ్యద్ ఫరూఖ్ అలీ, ప్రవీణా, చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, పద్మ, బషీర్ అహ్మద్ ఒవైసీ, ఖాజా సోహైల్ అహ్మద్, యుగేందర్, నర్సింహా, ఫయాజ్ అలీ, అజ్మత్, రాణి, గిరిజ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలకుగాను గురువారం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులు మీదుగా పౌరసంబంధాల శాఖ డివిజినల్ అధికారి అబ్దుల్ కలీం ప్రశంసాపత్రం అందుకున్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో జిల్లాను అగ్రగామిగా నిలుపుతాం :
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కలెక్టరేట్‌లో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాల అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రతిఒక్కరూ కంకణబద్ధులు కావాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని అధికారులకు, ఉద్యోగులకు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి త్యాగాలను ఎప్పటికీ మరవలేమని తెలిపారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో వ్యవహారించాలన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని, హైదరాబాద్‌ను ఉత్తమ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ పునరంకితులు కావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాను అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి కలెక్టర్ వివరించారు.

విద్యా శాఖ : విద్యా శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లాలోని 691 ప్రభుత్వ పాఠశాలలు, 253 ఎయిడెడ్ పాఠశాలల్లో మొత్తం 88,547 విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతున్నది. అలాగే ఎయిడెడ్ పాఠశాలల్లో 60 వేల విద్యార్థులకు మధ్యాహన భోజనం పథకం అమలు చేస్తున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమంలో భాగంగా 384 ప్రభుత్వ పాఠశాలలో మౌలిక



వసతుల కల్పన జరుగుతున్నవని, అదేవిధంగా అన్ని పాఠశాలలో విద్యార్థులకు టెస్ట్ పుస్తకాలు, 9,31,339 , నోట్ బుక్స్ 4,90,174 వర్క్స్ బుక్స్ 71,515, అదే విధంగా స్కూల్ యూనిఫామ్స్ అందించుటలో భాగంగా 1,05,281 మంది విద్యార్థులకు రెండు జతల దుస్తులు అందించామన్నారు. విద్యార్థుల ప్రాథమిక విద్యా విషయం పరిజ్ఞానం పెంపునకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరాసి కార్యక్రమం చేపట్టామని, జిల్లాలోని పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచడం తో పాటు విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయులును ప్రోత్సహించే కార్యక్రమం ఏర్పాటు చేసి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టామన్నారు.

రెవెన్యూ శాఖ :

పెన్షన్లు : జిల్లాలో అర్హులైన 2,71,963 మందికి ఆసరా పెన్షన్లు వివిధ క్యాటగిరిల వారీగా ప్రతినెలా రూ: 61,71,38,752 అందించడం జరుగుతుంది.

కల్యాణలక్ష్మి: జిల్లాలో కల్యాణలక్ష్మి పథకం కింద 1703 మందికి రూ 17,04,97,548 రూపాయలు అందించగా.. మిగితా లబ్ధిదారులకు త్వరలో అందిస్తామన్నారు.

షాదీ ముబారక్: జిల్లాలో షాదీ ముబారక్ పథకం కింద 5494 మందికి రూ.55,00,37,304 విలువ గల చెక్కులు అందించామని, మిగితా లబ్ధిదారులకు త్వరలో అందిస్తామని తెలిపారు.

సీఎం ప్రజావాణి కార్యక్రమం

సీఎం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 12 డిసెంబర్ 2023 నుంచి 14 ఆగస్టు 2024 వరకు జిల్లాకు సంబంధించిన 782 దరఖాస్తులు రాగా.. అందులో 719 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, మిగితా దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని చెప్పారు.

కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమం

కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 01 జులై 2023 నుంచి 31 జులై 2024 వరకు 2367 దరఖాస్తులను పరిష్కరించామన్నారు.

ప్రజాపాలన

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీల అమలులో భాగంగా మహాలక్ష్మి, గృహ జ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం జరగాలని ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయుటలో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాపాలన కేంద్రం ఏర్పాటు చేసి ఇప్పటివరకు 619 మంది లబ్దిదారులకు లబ్ది చేకూరే విధంగా చర్యలు చేపట్టారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ప్రయాణ సౌలభ్యంలో భాగంగా హైదరాబాద్ జిల్లాలో 18.69 కోట్ల మంది వినియోగించుకున్నారు.

మీ సేవ

మీ సేవ కింద హైదరాబాద్ జిల్లాలో 01 జులై 2023 నుంచి 14 ఆగస్టు 2024 వరకు 1,67,000 దరఖాస్తులను ఆమోదించి. దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చేయడానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లను నియమించారు. వారు ప్రతి బుధవారం రెవెన్యూ కార్యాలయాల్లో సందర్శన చేసే విధంగా ఆదేశాలిచ్చి.. తద్వారా రెవెన్యూ సేవలు మెరుగు పరిచేందుకు కృషి చేయడం జరుగుతుంది.

వైద్య మరియు ఆరోగ్య శాఖ

ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లాలోని 91 యూపీహెచ్‌సీఎస్, 169 బస్తీ దవాఖానాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఆందిస్తున్నామన్నారు. అదేవిధంగా 28 ఆర్‌బీఎస్‌కే బృందాల ద్వారా 2,27,450 మందికి వైద్య పరిక్షలు నిర్వహించగా 61,283 మందికి ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు గుర్తించి వైద్య సేవలు అందించడం జరిగింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల పెంపు అనంతరం 32,370 మందికి రూ.79.52 కోట్లు వైద్య చికిత్సలకు చెల్లించారు. జిల్లాలో జ్వర పీడితులను గుర్తించడానికి ఇంటింట జ్వర సర్వే నిర్వహించారు. జిల్లాలో ఆరోగ్యశ్రీ ద్వారా 44,657 మందికి



చికిత్స చేయగా వారికీ ప్రభుత్వం రూ.93,06,01,176 ప్రభుత్వం వివిధ రకాల వైద్య చికిత్సలకు చెల్లించారు.

మహిళా,శిశు,వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ

మహిళా,శిశు,వికలాంగులు మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలోని 18068 గర్భవతులు, బాలింతలు సేవలు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా 74522 మంది పిల్లలకు మెరుగైన సేవలు కలిపిస్తున్నామనీ, 03 ఏండ్ల నుంచి 06 ఏండ్ల వరకు 49112 మంది పిల్లలు లబ్ది పొందుతున్నారు. వారికి సంపూర్ణ ఆహారంతో పాటు పాలు, గుడ్లు ఇవ్వడం జరుగుతుంది. ఆలాగే 07 నెలల నుంచి 03 ఏండ్ల పిల్లలకు బాలామృతం, 804 అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ కల్పించి 37,924 మంది పిల్లలకు మెరుగైన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నామన్నారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం ద్వారా ఇప్పటివరకు 435 మందికి రూ.1,18,12,500 ఆర్థిక సహాయం అందించడంతో పాటు అక్రమ రవాణా బాధితులకు ఇప్పటివరకు 109 మందికి రూ.16,80,000 ఆర్థిక సహాయం కల్పించారు. వయోవృద్దుల ఆస్తుల పరిరక్షణకు ప్రతి శుక్రవారం కోర్టు నిర్వహించి.. వారి నిర్వహణ, రక్షణలో భాగంగా 200 కేసులను పరిష్కరించామన్నారు. చైల్డ్ కేర్ ఇసిట్యూషన్‌లో అనాధ పిల్లలకు సెమి ఆర్ఫన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వారికీ 2850 బర్త్, క్యాస్ట్, సదరం, ఆర్ఫన్ సర్టిఫికెట్ ఇచ్చామన్నారు. ఐసీపీఎస్ పథకం ద్వారా భిక్షాటన చేసే పిల్లల రక్షణకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం, ఇందులో పోలీస్, రెవెన్యూ అలాగే కార్మిక శాఖల సమన్వయంతో 226 మంది బాల, బాలికలను అలాగే 98 పిల్లల తల్లులను రక్షించామన్నారు.



మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం: జేటీసీ రమేష్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎందరో మహనీయులు త్యాగఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్య భారత దేశంలో ప్రతి పౌరుడు జాతి పురోభివృద్ధికి తోడ్పాటునందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ అన్నారు. గురువారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై.. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి.. జాతీయ గీతాన్ని ఆలపించారు. ప్రజలకు, ఉద్యోగులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జేటీసీ మాట్లాడుతూ త్యాగమూర్తుల ద్వారా సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలను భావితరాల వారికి పదిలంగా అందించడమే కాక.. జాతి ఔన్నత్యాన్ని పెంపుందించుటకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హోంగార్డులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవోలు ఎం.పురుషోత్తం రెడ్డి, సీపీ వెంకటేశ్వర్‌రావు, ఎంవీఐలు ఎం. సురేష్ రెడ్డి, బి.నరేందర్ నాయక్, రామేశ్వర్ రెడ్డి, ఏవోలు హనుమంతేశ్వర్ రావు, శ్రీనివాస్ రావు, రామ్ కుమార్, సినీయర్ అసిస్టెంట్ పర్వేజ్ ఖాన్, పాల్గుణ్ రెడ్డి, ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలకుగాను గురువారం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులు మీదుగా సమగ్ర శిక్ష జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్.రజిత ప్రశంసాపత్రం అందుకున్నారు.

నవతెలంగాణ -సిటీబ్యూరో



మహనీయులు అందించిన త్యాగఫలం

టి.పి.సి.సి రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

మహనీయులు అందించిన త్యాగఫలమే మనం ఇప్పుడు అనుభవిస్తున్నామని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాజులరామారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు

బచ్‌పన్ స్కూల్‌లో వేడుకలు

నవతెలంగాణ-ఓయూ

తార్నాకలోని బచ్‌పన్ ప్లే స్కూల్‌లో 78వ, స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఇన్సూరెన్స్ సర్వేయర్ అండ్ ఇన్స్ రెన్స్ ఫ్యాకల్టీ విజయ్ కుమార్ గడేర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మొక్కలు నాటారు. విద్యార్థులు దేశ నాయకులు వస్త్ర ధారణతో అలరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఎంవీఎస్‌డీ ఎస్డి ప్రసాద్ , టీచర్స్ ,పేరెంట్స్ పాల్గొన్నారు.









బంజారాహిల్స్‌లోని సీసీసీలో జాయింట్ కమిషనర్ గజారావు నేతృత్వంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం నిర్వహించిన జెండా ఆవిష్కరణ వేడుకల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులు పౌరసేవకు పునరంకితం కావాలి

- పిల్లలకు బాల్యం నుండే దేశ స్వాతంత్య్ర విశిష్టత పట్ల అవగాహన కల్పించాలి

- రాచకొండ సీపీ సుధీర్ బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో

78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను రాచకొండ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. గురువారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్‌లో సీపీ సుధీర్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ దేశ స్వాతంత్య్ర విశిష్టతను వివరించి, స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు. స్వాతంత్య్ర సమరయోధుల చెమట, రక్తంతో సాకారమైన స్వతంత్ర దేశంగా చక్కటి పరిపాలనతో అభివద్ధి దిశలో ముందుకు వెళ్తోందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, పిల్లలకు చిన్న వయసు నుండే దేశ స్వాతంత్య్రం పట్ల, దాని విశిష్టత పట్ల అవగాహన కల్పించాలన్నారు. పోలీసులు అందరూ కలసికట్టుగా ఒక కుటుంబంలా పని చేయాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమిష్టి కషితోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించడంలో రాచకొండ పోలీసులు చేస్తున్న కషిని అభినందించారు. ప్రజలకు సేవ చేసేందుకు సిబ్బంది పునరంకితం కావాలని సూచించారు. తమ బాధ్యతలు నిర్వర్తిస్తూ స్వాతంత్య్ర సమరయోధులు, పోలీసు అమరవీరుల అమర త్యాగాలను స్మరించుకోవాలని సిబ్బందికి సీపీ సూచించారు. ఈ వేడుకల్లో డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ అడ్మిన్ క్రైం అరవింద్ బాబుతోపాటు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారుల భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి

● పలు షాపింగ్ మాల్స్‌లలో సాంస్కృతి కార్యక్రమాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళలు, చిన్నారుల భద్రతపై నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో స్వాతంత్య్ర వేడులక నేపథ్యంలో 'మహిళలకు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణం కల్పిందా' మంటూ నగరంలోని పలు షాపింగ్ మాల్స్‌లలో గురువారం సాంస్క ృతి కార్యక్రమాలు నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో నగరంలోని అన్ని షాపింగ్ సెంటర్లు, మాల్స్‌లో మహిళల, చిన్నారుల భద్రతపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని, ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో నగర పోలీసుల ఆధ్వర్యంలో పరిశీలించారు. ముఖ్యంగా మహిళలు డ్రెస్ చేజింగ్ రూమ్స్, బాత్ రూమ్స్ తదితర ప్రాంతాలల్లో ఏమైనా స్పైకెమెరాలు, చిన్నా కెమెరాలు ఉంచారని తనిఖీలు చేశారు. మహిళలు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రతి ఒక్కరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, డీసీపీ డీ.కవితా, ఏసీపీ



ప్రశన్నలక్ష్మి, ఇన్‌స్పెక్టర్ ధన లక్ష్మితోపాటు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, ఎన్‌జీవోస్ తదితరులు పాల్గొన్నారు.



జలమండలిలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. జలమండలి వినియోగదారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఈఎన్సీ అండ్ రెవిన్యూ డైరెక్టర్ వీఎల్. ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, సీజీఎంలు, యునియన్ నాయకులు, ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ శ్రీనగర్ కాలనీ డివిజన్ ఆర్బిఐ క్వార్టర్స్, ఇమామ్ గుడాలో జాతీయ జెండా ఎగరవేశారు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎస్. ఆర్. శంకరన్ ఐఏఎస్ అకాడెమీలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్. ఆర్. శంకరన్ ఐఏఎస్ అకాడెమీ లో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఎస్.ఆర్. శంకరన్ ఐఏఎస్ అకాడమీ ప్రిన్సిపల్ కే సురేందర్ రెడ్డి జెండావిష్కరణ చేశారు.

జాతీయోద్యమ నాయకుల స్ఫూర్తితో ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను సమాజంలో వస్తున్నటువంటి మార్పులను నిరంతరం పరిశీలిస్తూ ప్రశ్నించేటువంటి తత్వాన్ని విద్యార్థులు పెంచుకున్నప్పుడే విద్యార్థులందరికీ ,మొత్తం సమాజానికి కుడు, గుడ్డ,తిండి సమపాళ్లలో అందినప్పుడే, మన భారత రాజ్యాంగంలో పేర్కొన్నటువంటి సర్వసత్తాక ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సాంఘిక , సమానత్వం. ఈ అంశాలు ప్రజలందరికీ చేరువ అయినప్పుడు మాత్రమే మన స్వాతంత్ర ఫలాలు కింద స్థాయిలోకి అందినట్టుగా గ్రహించాలని అందుకే ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని ఎస్.ఆర్. శంకరన్ ఐఏఎస్ అకాడమీ ప్రిన్సిపల్ కే సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

వాణిజ్య పన్నుల శాఖ విభాగంలో పనిచేస్తున్నటువంటి జిఎస్టి ఆఫీసర్ శ్రీ వి శ్రీనివాసరావుమాట్లాడుతూ ప్రపంచంలోనే ది గ్రేట్ అనిపించుకున్న ది నెపోలియన్, ది అలెగ్జాండర్ లాంటి వ్యక్తుల పారదర్శకతని చరిత్రని అధ్యయనం చేయడం ద్వారా విద్యార్థులు చరిత్ర సృష్టించాలని పిలుపునిచ్చారు. అకాడమీ పరిపాలన అధికారి కే .సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అత్యంత క్రమశిక్షణతో భారత స్వాతంత్రోద్యమాన్ని నిశితంగా పరిశీలించాలని మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమనేటువంటి అస్సాం బిడ్డ నిరంజన్ తాలూక్ దర్ స్ఫూర్తితో జాతీయ ఉద్యమం జరిగిన తీరును పరిశీలించి శతవసంతాల జాతీయోద్యమ వేడుకలకు సన్నద్ధం కావాలని అందుకోసం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎన్ .శాలిని ,కే. మౌనిక వి .స్నేహలత, భాగ్యమ్మ ,నరసమ్మ, పి వినీత, హెచ్ .ఉమాదేవి,బి రాజేందర్, కే .రామ్ గోపాల్ ఉమేష్ శ్రావణ్ విష్ణువర్ధన్ ,కరుణా కర్, వినేష్ కుమార్, టి .రాజాలింగం, సోషల్ మీడియా ఇన్చార్జ్ కోట మురళీకృష్ణ. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కే సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సాహిత్య అకాడెమీలో. రవీంద్ర భారతి ప్రాంగణం లో ఉన్న తెలంగాణ సాహిత్య అకాడెమీ వద్ద కార్యదర్శి బాలాచారి జాతీయ పతాకం ఎగుర వేశారు సంగీత నాటక అకాడమీ కార్యదర్శి బి.మనోహర్ విద్యా వేత్త శ్రీనివాస్ ఆచార్య కవి రాపోలు సుదర్శన్ తిరుపల్ అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.
నవతెలంగాణ-కల్చరల్



వివేక్ నగర్ చౌరస్తా వద్ద జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు చిలుకూరు అఖిలేష్ జాతీయ పతాకం ఎగుర వేసి నాటి మహనీయుల త్యాగాలు విస్మరించకుండా దేశ రక్షణకు ప్రతి వారూ సంసిద్ధం గా వుండాలని కోరారు. నవతెలంగాణ-కల్చరల్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్.



వెంకటగిరిలోని సాయి స్ఫూర్తి ఎంక్లేవ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో యూసఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగరవేసి అపార్ట్మెంట్ వాసులకు స్వీట్లు పంచిపెట్టారు. డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్ దాస్, సాయి స్ఫూర్తి అసోసియేషన్ ప్రెసిడెంట్ వినోద్ సెక్రటరీ సుధాకర్ సంతోష్ స్వామి, పార్టీ డివిజన్ స్థాయి నాయకులు శరత్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) యూనియన్ ఆధ్వర్యంలో రహమత్ నగర్ ఎస్ పి ఆర్ హిల్స్ రెండు బొమ్మల వద్ద ,గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజా సంఘాల నాయకులు టి సాయి శేషగిరిరావు, రాపర్తి అశోక్ ముఖ్య అతిథులు గా పాల్గొని జెండా ఎగురవేసి మాట్లాడుతూ , ఎంతోమంది త్యాగధనులు ,తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా , బ్రిటిష్ వారితో పోరాడి సాధించుకున్న స్వాతంత్రం ప్రజలందరికీ అనుగుణంగా ఉపయోగ పడినప్పుడే, నిజమైన స్వాతంత్రం వచ్చిందని భావించాల్సి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఆ ఛాయలేమీ కనిపించడం లేదని, తెల్ల దొరలు పోయి- నల్లదొరలు రాజ్యమేలుతున్నారని, రాజ్యాంగబద్ధంగా అన్ని హక్కులు, సౌకర్యాలు ప్రజలకు వెంటనే కల్పించాలని అన్నారు. స్వాతంత్ర ఫలాలు ప్రజలకు అందజేసే నాయకులు రావాలని, అప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జాకటి స్వామి, దేవదాస్ ,లక్ష్మణ్, భాగ్యరాజ్, నగేష్ ,సికిందర్, దిలీప్, బాలయ్య, దాది మల్ల కృష్ణ, జయపాల్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ

సీతఫలమండి డివిజన్‌లోని మధుర నగర్ పార్క్ లో గురువారం ఓపెన్ జిమ్‌ను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ప్రారంభించారు. అనంతరం పార్కులో మొక్కలు నాటారు. సికింద్రాబాద్ నియోజకవర్గం మొత్తం 70 లక్షల వ్యయంతో ఇవి నిర్మించినట్లు తెలిపారు. పార్కులోకి వచ్చే వాకార్స్ దష్టిలో పెట్టుకొని ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు ఓపెన్ జిమ్స్, పార్కులతో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని పేర్కొన్నారు.

దశలవారీగా నియోజకవర్గంలోని అన్ని పార్కుల్లో ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సామల హేమ ,మధుర నగర్ కాలని ప్రెసిడెంట్ పవన్ కుమార్ గౌడ్, సుంకు రాం చందర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మోతీ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి .ముఖ్యఅతిథిగా బోరబండ ఎస్సై నాగుల్ మీరా ప్రజా సంఘాల నాయకులు టి సాయి శేషగిరిరావు లు హాజరై మాట్లా డుతు, ఎందరో స్వాతంత్ర సమరయోధులు స్వతంత్ర పోరాటంలో ప్రజల స్వేచ్ఛ కొరకు అమరులయ్యారని, వారందరిని ఈ సందర్భంగా స్మరించుకోవాలని, ప్రాణాలర్పించి సాధించిన స్వాతంత్రం ఇప్పుడు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుంద నే ది కూడా ప్రజలు గమనించాలని అన్నారు. అన్ని సౌకర్యాలు దేశ ప్రజలకు ప్రధానంగా విద్యా, వైద్యం సామాజిక భద్రత మహిళా కార్మిక రంగ రక్షణ అందుబాటులోకి వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్ర ఫలాలు అందినట్టుగా భావించాల్సి ఉంటుందని తెలిపారు. సబ్ ఇన్‌స్పెక్టర్ నాగుల్ మీరా మాట్లాడుతూ, 24 గంటలు ప్రజల రక్షణ కోసం పనిచేస్తుంటామని, మనం రాసుకున్న రాజ్యాంగాన్ని కాపాడుతూ దానికి అనుగుణంగా తాము పనిచేస్తున్నామని ,ప్రజలు ఎప్పుడైనా ఏ విధమైన కష్టం వచ్చినా పోలీస్ డిపార్ట్మెంట్ ని సంప్రదిస్తే తగిన న్యాయం అందించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎస్సై కు, ప్రజా సంఘాల నాయకులకు శాలువా లు కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మోతీ నగర్ కార్యదర్శి బాలు, అధ్యక్షుడు శ్రీను, సలహాదారుడు సోమేశ్ ,మహమూద్, హనుమేష్, ఎల్లేష్, వీరేష్, సిద్దు, నగేష్ ,నరేందర్ ,దేవేందర్ బాబు, మియా, అహ్మద్ బాయ్ ,శ్రీనివాస్, మహేష్, చిట్టెమ్మ, భాగ్యమ్మ, సత్యమ్మ ,తిరుపతమ్మ ,లక్ష్మీ పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రతాప్ జన్మదిన వేడుకలు..

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు మాజీ సీనియర్ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ జన్మదిన వేడుకలను గురువారం అభిమానులు కార్యకర్తలు పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. అలాగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించి సన్మాన శాలువాలతో సన్మానం చేసి కేక్ కట్ చేయించారు. ఒకటవ వార్డు పరిధిలోని బాపూజీనగర్, లక్ష్మీనరసింహ కాలనీ, వనిత కాలనీ, నేతజనగర్, కంసారి బాజార్, ఖడక్ పుర, కష్ణ రెడ్డి నగర్, చిన్నతోకట్ట, పెద్దతోకట్ట, పెన్షన్ లైన్ సంజీవయ్య నగర్ కాలనీ, ఆరవ వార్డు పరిధిలో సీతారాం పురం, సెంటర్ పాయింట్, మూడవ వార్డు పరిధిలోని మాస్థాన చౌరస్తా ఆటో స్టాండ్, మడ్‌ఫోర్ట్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఓల్డ్ మడ్‌ఫోర్ట్ .అంబెడ్కర్ నగర్, షిఖ్ విలేజ్ ప్రాంతాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, బీజేపీ నాయకులు బానుక మల్లికార్జున్, బిఎన్.శ్రీనివాస్, జెపి యువసేన సభ్యులు. అజిత్ కళ్యాణ్, షకీబ్, పరమేష్, అశోక్, అరుణ్ యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరించిన ఉద్యమకారుడు డాక్టర్ ప్రభాకర్

నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ ఉద్యమకారుడు, ఆర్టీసీ కార్మిక నాయకుడు డాక్టర్ ప్రభాకర్ పలు ప్రాంతాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జూబ్లీ బస్ డిపో బూసరెడ్డి గూడలో జాతీయ జెండా ఎగురవేసి సందేశాన్ని ఇచ్చారు. పలువురు ఆర్టీసీ కార్మికులు స్థానికులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ఓయూ

చిలకలగూడ భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద సీఐటీయూ నాయకులు ఎం అజయ్ బాబు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగుర వేశారు. సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ నేతలు బి మధు, సూర్య ప్రకాష్, నరేందర్, నరసింహ, భాష, లక్ష్మి, భాషా భాయ్, సావిత్రి, అఫ్జల్ పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ లో గల ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం పరమేశ్వరమ్మ ,సిబ్బందితో కలిసి పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి పిల్లలకు మిఠాయి ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులకు మెడల్స్ అందించారు .

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

వల్లభ నగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలో వల్లబ్ నగర్ దేవీనగర్ కాలనీలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్. ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణలు చేశారు. బీఆర్ఎస్ నేతలు కర్రె జంగయ్య, బుర్రి యాదగిరి, కాలనీ సభ్యులు మల్లేష్ గౌడ్, నరసింహ ముదిరాజ్, ఆంజనేయులు గౌడ్, రమేష్ బాబు ముదిరాజ్ నసీర్, అయూబ్ ఖాన్, లక్ష్మీ పతి, లోకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

భారతీయ కళలు సాహిత్యం విలువలకు ప్రాధాన్యమిస్తాయి



జస్టిస్ లక్ష్మణ్

నవతెలంగాణ-కల్చరల్‌జి

భారతీయ కళలు సాహిత్యం విలువలకు ప్రాధాన్య మిస్తాయనీ పోరుగు దేశాలలో అశాంతి అభద్రతలు అలముకున్నా మనదేశం అట్టి విపత్తులు సంభవించే అవకాశాలు లేవని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ అన్నారు. కూచిపూడి నాట్యం లాస్యం భావం నర్తనం సమ పాళ్ళలో ఉంటాయని న్యాయ శాస్త్రం సత్య ధర్మ ల పై ఆ నాట్యం వలెనే ఆధార పడి వుంటుందని అభివర్ణించారు తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్‌టీఆర్ కళా మందిరం లో నృత్య కిన్నెర నాట్య సంస్థ నిర్వహణలో ప్రముఖ నాట్య గురువు డాక్టర్ శోభా నాయుడు శిష్యులు హైమవతి, ఉషా గాయత్రి శిష్యులు సంజన ల కూచిపూడి నాట్య ప్రదర్శన ప్రఖ్యాత నాట్య శాస్త్ర వేత్త ఆచార్య పోణాంకి శ్రీ రామ అప్పా రావు శత జయంతి ముగింపు వేడుక సందర్భం గా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ లక్ష్మణ్ నర్తక్రీమణులను అభినందిస్తూ ఉన్నత విద్య తో పాటు కళల అభ్యాసం కనీసం ఆరాధన అవసరం అన్నారు సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అధ్యక్షత వహించి మాట్లాడుతూ భారత ముని నాట్య శాస్త్రం ను శ్రీ రామ అప్పారావు తన దైన శైలిలో సవివరం సులభ శైలి లో అందించిన అభినవ భరత ముని అని పేర్కొన్నారు. నాట్య గురువులు అరుణ బిక్షు యశోద ఠాగూర్ లు మాట్లాడుతూ శ్రీ రామ అప్పారావు నాట్య శాస్త్రం కు సాహిత్యం కు వున్న అవినాభావ సంబంధం వివ రించారనీ తెలిపారు కిన్నెర రఘురాం స్వాగతం పలికిన సభలో ప్రముఖ నాట్య గురువు డాక్టర్ ఉషా గాయత్రి తదితరులు పాల్గొన్నారు

ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటేనే పెట్స్‌ను పెంచగలం



సినీ హీరోలు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ

నవతెలంగాణ - బంజారా హిల్స్...

పెట్స్ ను పెంచాలంటే మామూలు విషయం కాదని ఇంట్లో ఒక చిన్న బేబీకి ఎంత కేర్ తీసుకుంటామో అంత కేర్ తీసుకునే అంత ఓపిక ఉంటేనే పెట్స్ ను పెంచుకోవాలని హీరోలు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ అన్నారు.

జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 44 లో నూతనంగా ఏర్పాటు చేసిన సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్‌ను గురువారం వారు కలిసి ప్రారంభించి మాట్లాడారు. విజయ్ మాట్లాడుతూ తనకు పెంపుడు జంతువులు అంటే ఎంతో ఇష్టమని తమ ఇంట్లో కూడా తాము ముద్దుగా స్ట్రోమ్ అని పిలుచుకునే డాగ్ ఉందని తెలిపారు. దానివల్ల తాము ఎంతో రిలీఫ్ పొందుతామని గుర్తు చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ... హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయిలో పెంపుడు జంతువులకు వైద్యం అందించడంతో వివిధ సేవలు అందించేందుకు ఈ కేంద్రాన్ని నెలకొల్పినట్టు చెప్పారు. ముఖ్యంగా పెట్స్‌కు ఫ్రెండ్లీ వాతావరణం చాలా ముఖ్యమని ఆ వాతావరణం తాము ఈ ఆస్పత్రిలో నెలకొల్పినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సంధ్యశ్రీ రెడ్డి పాల్గొన్నారు.



స్టార్ గ్లోబల్ స్కూల్ స్వాతంత్ర్య వేడుకలు

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

వెంకటగిరిలోని స్టార్ గ్లోబల్ స్కూల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్, కరస్పాండెంట్ వసి మున్నీసా మాట్లాడుతూ, ఈ థీమ్ ద్వారా, పాఠశాల విద్యార్థులలో సోదర భావాన్ని పెంపొందించాలన్నారు. ఇక్కడి విద్యార్థులు విభిన్న నేపథ్యాలు, విభిన్న సంస్కృతులు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ పాఠశాల ప్రాంగణంలో ఏకమయ్యారని.. వారు భారతదేశ భవిష్యత్తు, తాము, భారతీయులు గర్వించే సాంస్కృతిక విలువలను అభినందించాలన్నారు విద్యార్థులు చరిత్రను తెలుసుకోవడానికి, వారిని కనెక్ట్ చేయడానికి దారి తీస్తుందన్నారు. భాషల్లో భిన్నత్వంలో- ఏకత్వాన్ని చాటేందుకు వక్తత్వం, నత్యం, వీధినాటకం, గానం వంటివి ప్రదర్శించారు. జనరల్ నాలెడ్జ్ క్విజ్ నిర్వహించారు.

బోరబండ డివిజన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

బోరబండ డివిజన్‌లోని ఎస్‌ఆర్‌ఆర్ పురం సైట్ -1, వినాయక రావు నగర్, బంజారా నగర్ సహ వీకెర్ సెక్షన్లలోని పలు బస్తీలలో జాతీయ పతాకాలను బోరబండ కార్పొరేటర్ బాబా పసివుద్దీన్ ఎగరవేశారు. స్థానిక నాయకులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు.





మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఓయూ

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పుట్టినరోజు వేడుకలు గురువారం ఓయు ఆర్ట్స్ కళాశాల ఎదుట బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మేడి పవన్ దేవాన్ష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. మేడి పవన్ మాట్లాడుతూ. యావత్ విద్యార్థి లోకం తరపున సండ్ర వెంకట వీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ. ఆ తిరుపతి వెంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు. మునుముందు ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి రాష్ట్ర , దేశ రాజకీయాలను శాశించే స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తిరునగరి రంగారావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య , విద్యార్థి నాయకుడు మహేష్, వేణు, జిబ్రాన్, సురేష్ ఓయు విద్యార్థులు పాల్గొని సండ్ర వెంకట వీరయ్య కి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.



ఓయూ నాన్ టీచింగ్ హోమ్‌లో...

నవతెలంగాణ-ఓయూ

నాన్ టీచింగ్ హోమ్ లో జాతీయ పతాకాన్ని ఓయూ రిజిస్ట్రార్ ప్రో.పప్పుల. లక్ష్మినారాయణ ఎగరవేసి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో తుంటియా అధ్యక్షులు జ్ఞానేశ్వర్, నాగరాజా రావు, శివ శంకర్,విజయ్ కుమార్, అక్బర్ బైగ్,రవి, భూంరావ్, అశోక్, యూసఫ్ జలీల్, మెహెతాబ్ ఖలీల్ ఖాన్,ఉద్యోగులు పాల్గొన్నారు.



ఘనంగా వేడుకలు నిర్వహించిన గుర్రం రామకృష్ణ

నవతెలంగాణ-కంటోన్మెంట్

పద్మశాలి సంఘ, నగర తెలుగు యువత సీనియర్ నాయకుడు గుర్రం రామకష్ణ ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఎగరవేశారు కార్యక్రమంలో స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - జూబ్లీహిల్స్ .

వెంగళరావు నగర్ డివిజన్‌లోని మధురానగర్, వెంగళరావు నగర్ మెయిన్ రోడ్ ,వెంగళరావు నగర్ గవర్నమెంట్ హై స్కూల్, జవహర్ నగర్ సాయిబాబా టెంపుల్ వద్ద, యాదగిరి నగర్, జవహర్ నగర్ గాంధీ బొమ్మ సెంటర్, రహమత్ నగర్ వీడియో గల్లీ వద్ద ఏర్పాటుచేసిన జాతీయ జెండాలను, స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ దేదీప్య, డివిజన్ అధ్యక్షులు విజయ ముదిరాజ్‌తో కలిసి ఎగరవేసి వేడుకను ఘనంగా జరుపుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com



బోడుప్పల్‌లోని భాష్యం పాఠశాల లో ఘనంగా 78 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

బహు భాషా కవితలు ప్రాంతీయ భాషల పై అవగాహన కల్పిస్తాయి



నవతెలంగాణ-కల్చరల్

బహు భాష లలో కవితలు వినటం వల్ల ఆయా ప్రాంతీయ భాషల సాహిత్యం లో వస్తున్న మార్పులు పై అవగాహన కల్పిస్తాయనీ ప్రసిద్ధ సాహితీ వేత్త ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా లలిత కళా వేదిక పై మానస ఆర్ట్స్ గాన సభ సంయుక్త ఆధ్వర్యంలో బహు భాషా కవి సమ్మేళనం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య వెంకట రెడ్డి జాతీయ సమగ్రత కు ప్రతీక గా దేశం లోని పలు భాషల కవులు తమ కవితలు వినిపించటమే నన్నారు. ప్రఖ్యాత ప్రవచన కర్త డాక్టర్ అనంతలక్ష్మి నీ మానవతా వాది వి.సి హెచ్. హనుమంత రావు స్మారక పురస్కారం బహుకరించి పౌరాణిక ప్రబంధ సాహిత్యం లో అపార పాండిత్య వంతురాలు అని కొనియా డా రు.సాహితీ వేత్త రాధా కుసుమ అధ్యక్షత వహించిన సభలో కవి రఘు శ్రీ స్వాగతం పలుకుతూ హనుమంత రావు సామాజిక చింతనా పరులు జీవితాంతం సేవా దృక్పథం తో సహాయ పడే వారనీ వివరించారు.సంస్థ అధ్యక్షుడు రామచంద్ర రావు వందన సమర్పణ చేశారు

ఆశిష్ పూరి ఆధ్వర్యంలో 4వ మహా అన్నదానం



నవతెలంగాణ-ఓయూ

తార్నాక ,విజయ పురి కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవం, తన తల్లి శుభపూరి పుట్టినరోజు పురస్కరించుకుని గురువారం ఆశిష్ పూరి 4వ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు జాతీయ నేతల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జగదీష్ పూరి మిత్రులు షారుక్ ,రాజీ ,సంతోష్ ,శివ ,వేద్ ,మోహిత్, 543 మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీఎం పదవికి రాజీనామా చేసి అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఓయూ జేఏసీ చైర్మెన్ డాక్టర్ కరాటే రాజు నాయక్.



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను 100 రోజుల్లో అమలు చేయనందుకు మాజీ మంత్రి హరీష్ రావు సవాలు మేరకు సీఎం పదవికి రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఓయూ జేఏసీ చైర్మెన్ డాక్టర్ కరాటే రాజు నాయక్ డిమాండ్ చేశారు. ఆగస్టు 15 వరకు ఆరు గ్యారెంటీలను, రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తానని చెయ్యని పక్షంలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తా అని రేవంత్ రెడ్డి చెప్పారని.. దానికి తగట్టుగా ఆగస్టు15 నాటికి ఈ రోజు కు ఆరు హామీలను నెరవేర్చనందుకు 100 శాతం రైతులకు రుణమాఫీ చేయనందుకు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు..తెలంగాణ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేసి ఓట్లు దండుకున్నందుకు అమరవీరుల స్థూపం దగ్గర ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డా.కరాటే రాజు నాయక్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నైజం మోసం చేయడం అని డాక్టర్ కరాటే రాజు నాయక్ తీవ్రంగా ధ్వజమెత్తారు.



గీత హైస్కూల్లో ప్రిన్సిపల్ శ్రీ హరినాధరావు ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగిరేసి ఆట పోటీలు నిర్వహించి వేడుకలు జరుపుకున్నారు.
నవతెలంగాణ-అల్వాల్



త్యాగరాయగానసభలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ లో పర్సన్ - ఇన్‌చార్జ్ శ్రీ పలని కదిరవన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ , సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ -1 గ్రంథపాలకురాలు చంద్రకళ గారు, సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ -1 గ్రంథపాలకురాలు సుబ్బలక్ష్మి పాల్గొన్నారు. హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యాలయ సిబ్బంది, టెక్నికల్ సెక్షన్ సిబ్బంది, సిటీ సెంట్రల్ లైబ్రరీ సిబ్బంది,హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

తార్నాకలోని టీజేఏసీ కేంద్ర కార్యాలయంలో 78వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు టీజేఏసీ చైర్మన్ ప్రొ. ఇటిక్యాల పురుషోత్తం , ఓయూ సోషల్ సైన్స్ మాజీ డీన్ ప్రొ. అర్జున రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భారతదేశంలో 78 సంవత్సరాల్లో ప్రజాస్వామ్య యుతంగా స్నేహపూర్వకంగా జీవిస్తున్న సమాజం మరియు యువత పెడదోవన పడుతుండడం బాధాకరమని రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు కాలనీలో దొంగతనాలు దోపిడీలు హత్యలు పట్టబగలే జరగడం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో చాలా దారుణమైన పరిస్థితులు నెలకొనడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ప్రజాస్వామ్య యుతంగా ప్రజలకు హెచ్చరితంగా జీవించడానికి అవకాశం కల్పించే విధంగా పాలన సాగించాలని వారు విజ్ఞప్తి చేశారు రోజురోజుకో కులాల పేరుతో మతాల పేరుతో దేవుళ్ళ పేరుతో ప్రజలలో భిన్నాభిప్రాయాలు చోటు చేసుకోవడం మనలాంటి ప్రజాస్వామిక దేశంలో మంచిది కాదని ప్రజలు కూడా ప్రభుత్వాలకు సహకరించి అందరూ స్నేహపుర స్నేహపూర్వకమైన జీవితాలు గడిపినప్పుడే సమాజము సుఖశాంతులతో ఉంటుందన్నారు.ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.



రామ్ గోపాల్ పేట్ డివిజన్‌లోని రాజస్థాన్ సేవా సంఘటన ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ సేవా సంఘటన అధ్యక్షులు విశాల్ మండే , జగదీష్ ధరక్, రామ కిషన్ మదాని, గోపాల్ బంధావే, గోవింద్ అనేకమంది జెండా ఎగరేసిపంద్రాగస్టు ఘనంగా నిర్వహించారు.
నవతెలంగాణ-బేగంపేట



రామ్ గోపాల్ ట్ డివిజన్‌లో పలు ప్రాంతాలలో జెండా ఎగరసిన కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్.
నవతెలంగాణ-బేగంపేట



నవతెలంగాణ-బేగంపేట

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బన్సీలాల్ పేట్ డివిజన్ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో న్యూ బోలక్ పూర్ శ్రీ హనుమాన్ దేవాలయము సమీప ప్రాంతంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి రాష్ట్ర బిజెపి యువ నాయకులు మర్రి పురురవ రెడ్డి తో కలిసి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చైర్మెన్ అబ్దుల్లా బిన్ సాది, కమిషనర్ వాణిరెడ్డిల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - చంపాపేట్



సైదాబాద్‌లో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సంరెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి జాతీయ జెండాను ఎగురవేశారు.

నవతెలంగాణ-మీర్‌పేట్



మీర్‌పేట్‌లోని మాహేశ్వరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తదితరులు..



చంపాపేట్‌లో జీవీఆర్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ డైరెక్టర్ రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ..



తుర్కయంజాల్ సహకార సంఘం ఆవరణలో జెండా ఎగురవేస్తున్న డీసీసీబీ చైర్మెన్ సత్తయ్య.



తొర్రూర్‌లోని తుర్కయంజాల్ సహకార సంఘం ఎదుట జెండా ఎగురవేసిన మాజీ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడువంగేటి లక్ష్మారెడ్డి.

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్



కార్పొరేషన్ పరిధిలో శ్రీ సాయి బాలాజీ హెూమ్స్ కాలనీ అధ్యక్షులు రామ్ గౌడ్ ఆధ్వర్యంలో మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రపాల్ రెడ్డి, మల్లికార్జున శర్మ, పరమేశ్వర్, పవన్ కుమార్, నరేష్, శేఖర్ యాదవ్, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాగోలు డివిజ న్‌లోని బండ్లగూ డలో ఉన్న జీఎస్‌ఐ శిక్షణ సంస్థలో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పుర స్కరించుకొని శిక్షణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, హెడ్ డాక్టర్ మాథ్యూ జోసెఫ్ జాతీయ జెండాను ఎగురవేశారు.



నవతెలంగాణ-నాగోల్



నాగోలు డివిజన్‌లో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ సుధీర్ కృష్ణ, ఆర్టీవో కార్యాలయంలో ఆర్టీవో రవీందర్ కుమార్, స్థానిక ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ వెంకటేశం జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

అదేవిధంగా కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ నాథ్ యాదవ్ డివిజన్‌లోని పలు



కాలనీలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఎగురవేశారు.

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్



స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని లస్కర్‌గూడ గ్రామ మాజీ ఎంపీటీసీ సీక సాయికుమార్ గౌడ్ తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు గురువారం షూస్ పంపిణీ చేశారు. అలాగే ఇటీవల ప్రమాదానికి గురైన గ్రామస్తులు గౌతమ్, అండాలమ్మలకు పదివేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

మండలంలోని బాటసింగారం పండ్ల మార్కెట్‌లో సీఐటీయూ అనుబంధ హమాలీ కూలీల కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లేపాక వీరయ్య ఆధ్వర్యంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా అధ్యక్షులు కీసర నర్సిరెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నరసింహ, ఆలేటి ఎల్లయ్య, సిహెచ్ వెంకన్న, జి. శివ, గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ హమాలి కూలీల సంఘం అధ్యక్షులు ఎస్ డి మజీద్, ఉపాధ్యక్షులు ఎండి షరీఫ్, సహకార్యదర్శి చిన్న, నాయకులు దేవేందర్ షరీఫ్, కే శంకర్, కార్మికురాలు జి. పిచ్చమ్మ పాల్గొన్నారు.



నాగోల్ పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న సీఐ సుధీర్ కృష్ణ.

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రభుత్వ అందుల పాఠశాల దారుల్ షిఫాలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి.. జాతీయ గీతాన్ని అలపించారు. అనంతరం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



మలక్‌పేట్ ఆర్టీఏ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో కిష్టయ్య జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-వనస్థలిపురం



78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాల, బీఎన్‌రెడ్డి నగర్ ఫేస్ 3, శ్రీరామ్ నగర్, వైదేహి నగర్, శ్రీపురం కాలనీ, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ ట్రాలీ ఆటో అసోసియేషన్, వీరాంజనేయ కాలనీ, పివిఆర్ కాలనీ, పద్మావతి కాలనీ, శ్రీ శ్రీనివాస కాలనీ, సాహెబ్ నగర్ బతుకమ్మ కుంట కాలనీలలో జాతీయ జెండాను కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, ఎస్సీ మోర్చా సెక్రెటరీ దుర్గాప్రసాద్, ఠాగూర్ సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దినేష్, రాధాకృష్ణ, కాలనీ ప్రతినిధులు, దామోదర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజు గౌడ్, శ్రీధర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీధర్ రావు, చిత్రాంజన్, నరేష్ యాదవ్, సత్యనారాయణ, రామయ్య సాయి నికేతన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు విజేందర్, బిట్టు ఆధ్వర్యంలో కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలంచారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇరివేంటి శ్రీనివాస చారి, బీజేపీ సీనియర్ నాయకులు శశిధర్ రావు, పల్సం శ్రీకాంత్ గౌడ్, శంకర్ రావు, గులాబ్ సింగ్, మందుల నరేందర్, ఆనంద్, శ్రీధర్, సత్యనారాయణ చారి, సిద్దప్ప, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -చంపాపేట్

చంపాపేట్ డివిజన్ పరిధిలోని అలేఖ్య టవర్ వద్ద హ్మాజాహకార్స్ అన్ని రకాల కార్స్ అమ్మకాలు, కొనుగోలు యజమాని మహమ్మద్ హసన్ అలీ ఆధ్వర్యంలో సాగర్ రింగ్ రోడ్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మహమ్మద్ హసన్ అలీ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ముజాహిద్ అలీ, మొహమ్మద్ జాహిద్ అలీ, మహమ్మద్ ఆబెద్ అలీ, మహమ్మద్ హమీద్ అలీ, మొహమ్మద్ అబ్దుల్ కయుం, మహమ్మద్ అబ్దుల్ రహిమాన్ వాసిబాని, సంతోష్ నగర్ మాదన్నపేట్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్ పాల్గొన్నారు.



న్యూ బృందావన్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ - మీర్‌పేట్



మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధిలోని న్యూ బృందావన్ కాలనీ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా వరికుప్పల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్, ట్రెజర్‌గా వివేక్‌లను స్థానిక కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ నీలా రవి నాయక్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ఎల్బీనగర్

బోనాల పండుగ సందర్భంగా చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవనగర్ కాలనీలో బోనం ఎత్తుకున్న యువతి

వృద్ధురాలు అదృశ్యం

నవతెలంగాణ-హయత్ నగర్



వృద్ధురాలు అదృశ్యం అయిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అంబర్‌పేటలోని అంబికా నగర్ కోలన్‌లో నివాసం ఉంటున్న ఆవుల అనసూయ..ఈ నెల 14న ఇంట్లో నుండి వెళ్లిపోయింది. ఎంతకీ ఇంటికి తిరిగి రాలేదు. వెంటనే ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వృద్ధురాలు చామన ఛాయా కలర్. ఎత్తు 4.9 అడుగులు. తెల్ల జుట్టు కలిగి వుంటుందని, మతి స్థిమితం కూడా లేదని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

'రోడ్డు మరమ్మతు పనులను చేపట్టాలి'

నవతెలంగాణ- బడంగ్‌పేట్

బాలాపూర్ నుండి చాంద్రాయణ గుట్ట రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని కంటెస్టెంట్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి కోరారు. ఈ మేరకు పీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. రానున్న గణేష్ ఉత్సవాల దృష్ట్యా బాలాపూర్ నుండి ప్రారంభమయ్యే భాగ్యనగర్ గణేష్ నిమజ్జన ప్రధాన ఊరేగింపు వెళ్ళే రహదారి బాలాపూర్ నుండి చంద్రాయణ గుట్ట రోడ్డు మార్గం అద్వాన్న పరిస్థితుల ఉండడంతో ఈ రోడ్డును వెంటనే బాగు చేయించాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, సమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వంగేటి మధుసూదన్ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, కళ్లెం గోవర్ధన్ రెడ్డి, పో రెడ్డి అరవింద్ రెడ్డి, కుంట సత్యనారాయణ రెడ్డి, కళ్లెం ప్రశాంత్ రెడ్డి, కొండా ఇంద్రారెడ్డి, విజయ్ రెడ్డి, వంగేటి రాఘవరెడ్డి, అచ్చన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

